RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి  ఎడిటర్: బాదావత్ బాలాజి  సంపుటి :04  సంచిక :29  శనివారం 25 ఏప్రిల్ 2026  పేజీలు -8  వెల రూ 5-00

## ఇష్టం లేని గర్భం కొనసాగించాలని బలవంతం చేయలేము

### 15 ఏళ్ల బాలిక కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు



ఏడు నెలల గర్భాన్ని తొలగించుకునేందుకు 15 ఏళ్ల బాలికకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఒక మహిళను మరీ ముఖ్యంగా బాలికను బలవంతం చేయలేమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. అలా బలవంతం చేసే హక్కు ఏ న్యాయస్థానానికి లేదని స్పష్టంచేసింది. పుట్టబోయే బిడ్డ కంటే గర్భం కొనసాగించే విషయంలో ఆ మహిళ తీసుకునే నిర్ణయానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఇష్టం లేకుండా ఆ బాలిక తన గర్భాన్ని కొనసాగిస్తే అది ఆమె మానసిక ఆరోగ్యం, విద్యావకాశాలు, సామాజిక స్థితిగతులపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఒక బిడ్డకు జన్మనిచ్చే విషయంలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ ఆమెకు ఉండాలి. ఒక అవాంఛిత గర్భాన్ని కొనసాగించమని మహిళను ఒత్తిడి చేయడం అంటే.. ఆమె రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుంది అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది.

రిపోర్టర్లు కావలెను
ఈ క్రింది పోస్టులకు అనుభవజ్ఞులు కావలెను
సబ్ ఎడిటర్లు - 02
బ్యూరో చీఫ్ (ఉమ్మడి వరంగల్ జిల్లా) - 01
స్టాఫ్ రిపోర్టర్లు - 06 (జనగాం, మానుకోట, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ)
అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ - 01
యాడ్ ఆఫీసర్స్ - 02
సర్క్యులేషన్ ఆఫీసర్ - 01
అనుభవాన్ని బట్టి వేతనం ఇవ్వబడును.
ఇంకెందుకు ఆలస్యం...
9347332442, 8096677136 నంబర్‌కు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



# సంపాదకీయం

## ఆర్టీసీ డ్రైవర్ శంకరన్నకు
## నివాళులర్పిస్తూ...

తొందరపడ్డావన్నా...
కుటుంబం గుర్తుకు రాలేదాన్నా...
నీ కోసం ఎదురుచూసే కళ్లను ఒక్కసారి ఆలోచించలేదాన్నా...

డిమాండ్ల సాధనకై ప్రాణాలర్పిస్తివి...
ఒక వేళా అవి నెరవేరినా
ఆ ఫలితాలు ఆస్వాదించేది ఎవరన్నా..

నీ కుటుంబానికి దిక్కెవరే...
నీ భార్య,పిల్లల కన్నీళ్లు తుడిచేది ఎవరు...
ఎవరి కోసమే నీ త్యాగం...

నాలుగు రోజులు నీ పేరుతో నినాదాలు...
కొంతమంది రాజకీయ నాయకుల మాటలు...
కొన్ని సంఘాల హామీలు...
కాలం గడిచేకొద్దీ అవి గాలిలో కలిసిపోవునే.!
నీ ఇంటి నిశ్శబ్దం మాత్రం ఎప్పటికీ మిగిలిపోతుంది...

తొందరపడ్డావన్నా...

స్వరాష్ట్ర సాధన కోసం మంటల్లో కాలి
ఉరి కొయ్యలను ముద్దాడి
ఎన్నో విధాలుగా ప్రాణాలర్పించిన అమరులను కూడా
మరిచిపోయిన లోకమే ఇది...
వారి త్యాగంతో అందలమెక్కి
భోగభాగ్యాలు అనుభవిస్తూ
ఆ అమరుల కుటుంబాలను
కన్నెత్తి కూడా చూడని వాస్తవం ముందు
నువ్వెలా నమ్మితివే అన్నా...

తొందరపడ్డావన్నా...

నిన్నటి ఆ అగ్ని జ్వాలల్లో
ఒక మనిషి కాదు అన్నా...
ఒక కుటుంబం కాలిపోయింది...
ఒక ఆశ కూలిపోయింది...

నీ అడుగు ఆగి ఉండి ఉంటే
నీ స్వరం ఇంకా పోరాటంగా మారేది...
నీ ఊపిరి ఇంకా ఎంతో మందికి బలంగా నిలిచేది...

చావు కాదు దారి...
బతికి పోరాడితేనే గెలుపని ఎలా మరిసితివే...

నీ కథ ఒక హెచ్చరిక కావాలి...
ఇంకో కార్మికుడు ఆ అంచున నిలబడకుండా...
ఇంకో ప్రాణం అగ్నికి ఆహుతి కాకుండా...

పోరాటం ప్రాణాలతో కాదన్నా...
ప్రాణాలు నిలబెట్టి చేసే పోరాటమే నిజమైన విజయం...
మరోకరు ఈ తొందరపాటుతో మరో కుటుంబానికి శోకం మిగల్చకూడదని ఆశిస్తూ...



సైదులు అలువాల

# ఇక చైనాకు చుక్కలే...

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:**ప్రపంచ దృష్టి పశ్చిమాసియా యుద్ధం, శాంతి చర్చలపై ఉంది. దేశ ప్రజల దృష్టి ఐదు రాష్ట్రాల ఎన్నికలు, వాటి ఫలితాలపై ఉంది. ఈ సమయంలో కేంద్రం దేశ సరిహద్దులో మొదలు పెట్టిన ఓ పనిని పూర్తిచేసే దిశగా చర్యలు చేపట్టింది. లద్దాక్‌లో కీలక టన్నెల్ పనులను దాదాపు ముగించబోతోంది. బాల్క్ నుంచిమీనామార్గ్ వరకు 13 కిలోమీటర్ల పొడవైన జోజులా పర్వతాన్ని తవ్వుతూ, రోజుకు 4 మీటర్ల వేగంతో పనులు జరుగుతున్నాయి. మే 30 నాటికి మిగిలిన 300 మీటర్లు పూర్తి చేయబోతున్నారు. దీనికి న్యూ ఆస్ట్రియన్ టన్నెలింగ్ పద్ధతి వాడుతున్నారు.అక్టోబర్ నుంచి ఏప్రిల్ వరకు జోజులా పాస్ మంచుతో కప్పిపోతూ, శ్రీనగర్--లద్దాక్ మార్గం మూసుకుపోతుంది. స్థానికులు ఆహారం, మందులు నిల్వ చేసుకుంటారు; సైన్యం ఇంటర్--కంటినెంట్ ప్లాన్లతో స్వయం సమృద్ధిగా ఉంటుంది. ఈ టన్నెల్



పూర్తయితే, 365 రోజులు వాహనాలు, భారీ ఆయుధాలు తరలింపునకు వీలవుతుంది. ప్రస్తుతం 29 కి.మీ./గం వేగం 70 కి.మీ./గం అవుతుంది. దూరం, ఖర్చు గణనీయంగా తగ్గుతాయి.2018 నుంచి చైనా లద్దాక్ భూభాగాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తోంది, భారత్ ధైర్యంగా తిప్పికొట్టింది. ఈ ప్రాజెక్ట్ చైనా--పాక్ సరిహద్దుల్లో సైనిక ఉద్దీపనను బలోపేతం చేస్తుంది. హిమాచల్ నుంచి దక్షిణ లద్దాక్‌కు ఆధార మార్గం (నిము--పదుమ్--దార్చా) జోజులాను మరింత కీలకం చేస్తుంది. శింకు లా టన్నెల్ (4.1 కి.మీ., 15,800 అడుగుల ఎత్తు) కూడా హిమాచల్--లద్దాక్ కనెక్ట్‌ను లింక్ చేస్తుంది.ఈ ఇన్‌ఫ్రా పుష్ రక్షణ భద్రతను పెంచడమే కాక, వాణిజ్యం, పర్యాటకం, స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. బిలాస్పూర్--మనాలీ--లెహ్ రైలు (రూ.1.31 లక్షల కోట్లు), లెహ్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ (రూ.640 కోట్లు)లతో కలిపి లద్దాక్ 'ట్సునామి ఆఫ్ డెవలప్‌మెంట్'కు సాక్షియైంది. రూ.20,660 కోట్లు రోడ్లకు కేటాయించారు. బీఆర్‌వో ప్రాజెక్ట్ విజయక్‌లో లెహ్--చాలుంకా, కార్గిల్--దుమ్గిల్ మార్గాలు మెరుగయ్యాయి.

# ఐ బొమ్మ రవి పొలిటికల్ అనలిస్ట్ అవతారం

**హైదరాబాద్ ఏప్రిల్ 24:** సినిమాల పైరసీ.. వాటిని తన వెబ్సైట్లో అప్లోడ్ చేయడం.. దానిద్వారా అక్రమంగా డబ్బు సంపాదించడం వంటి వాటిని అలవాటుగా మార్చుకున్న ఐ బొమ్మ రవి.. ఇప్పుడు కొత్త అవతారం ఎత్తాడు. తెలంగాణ పోలీసులు పట్టుకోవడం.. తమదైన స్టైల్ లో ట్రీట్మెంట్ ఇవ్వడంతో అతడు తన ధోరణి మార్చుకున్నాడు. 100 జింకలను తిన్న పులి శాంతి కపోతంగా మారినట్టు.. అక్రమ వ్యాపారానికి.. దందాలకు అలవాటు పడి.. చివరికి పోలీసులకు చిక్కిన రవి.. ఇప్పుడు పొలిటికల్ ఎనలిస్టుగా మారిపోయాడు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో తమిళనాడు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల పట్ల యావత్ దేశం మొత్తం ఆసక్తిగా ఉంది. ఎందుకంటే డిఎంకె కాంగ్రెస్, అన్న డీఎంకే బీజేపీ, టీవీకే పార్టీలు ఇక్కడ పోటీలో ఉన్నాయి. అధికారాన్ని దక్కించుకుంటామని డిఎంకె.. ఈసారి మార్పు స్పష్టంగా ఉంటుందని అన్న డిఎంకె.. ప్రజలు కొత్త తరహా



రాజకీయాలను చూస్తారని టీవీ కే నేతలు చెబుతున్నారు రికార్డు స్థాయిలో 91 శాతాన్ని మించి అక్కడ పోలింగ్ నమోదు అయినట్టు వార్తలు వస్తున్నాయి. ఇంకా చాలామంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూ లైన్ లో ఉన్నట్టు తెలుస్తోంది. సాయంత్రం ఐదు గంటల వరకే పోలింగ్ సమయం ముగియడంతో.. ఆ సమయం నాటికి పోలింగ్ కేంద్రంలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని పోలీసులు ఇస్తున్నారు.పోలింగ్ నేపథ్యంలో రవి ట్విట్టర్లో ఒక ట్వీట్ చేశాడు. దాని ప్రకారం తమిళనాడు రాష్ట్రా ఎన్నికల్లో అధికార డిఎంకె మరోసారి అధికారాన్ని దక్కించుకునే అవకాశం ఉందట. విజయ్ పార్టీకి 15 నుంచి 20 వరకు ఓటింగ్ లభిస్తుందట. జన నాయకుడు సినిమా విడుదల కాకముందే లీక్ అయింది. దీంతో తమిళ ప్రజల్లో విజయ్ పట్ల సింపతి పెరిగింది. అది కాస్త టీవీకే పార్టీకి ప్లస్ అయిందని రవి భావిస్తున్నాడు.. అతడు చేసిన ఈ ట్వీట్.. సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తోంది. మొన్నటిదాకా పైరసీ వ్యాపారం చేశావు.. ఇప్పుడేమో పొలిటికల్ గా మారిపోయావా.. ఏమైనాప్పటికీ నీ విశ్లేషణ వాస్తవ పరిస్థితికి దగ్గరగా ఉందని కొంతమంది అంటుంటే.. మిగతావారేమో ప్రశాంత్ కిషోర్ లాగా నువ్వు కూడా ఒక సంస్థను ఏర్పాటు చేసి.. కోట్లు సంపాదించుకో అంటూ మరి కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు.

# బీజేపికి రాహుల్ బలం...

జాతీయ రాజకీయాల్లో శతాబ్ద కాలం పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుత మోదీ శకాన్ని ఎదుర్కోవడంలో అనుసరిస్తున్న వ్యూహాలు ఆ పార్టీని మరింత ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న రాజకీయ ఎత్తుగడలను దీటుగా ఎదుర్కోవడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమవుతోంది. మోదీ ఏ నిర్ణయం తీసుకున్నా, దానికి నిర్మాణాత్మకమైన ప్రత్యామ్నాయాన్ని చూపాల్సింది పోయి.. గుడ్డిగా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మోదీ పరిపాలనపై చర్చించకుండా కేవలం ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ప్రతికూలత పెరుగుతోంది. ”గతంలో 'మౌత్ కా సౌదాగర్' నుంచి మొన్నటి 'చౌకీదార్ చోర్ హై' వరకు, ఇప్పుడు ప్రధానిని 'టెర్రరిస్టు' అంటూ సంబోధించే స్థాయికి కాంగ్రెస్ నేతలు దిగజారడం ఆ పార్టీకే నష్టం చేకూరుస్తోంది. ఒక దేశ ప్రధానిని అప్రజాస్వామిక పదజాలంతో దూషించిన ప్రతిసారీ మోదీ దానిని అస్త్రంగా మార్చుకుని ప్రజాక్షేత్రంలో సానుభూతి పొందుతున్నారు. కాంగ్రెస్ ఉక్రోశం నుంచి పుట్టుకొస్తున్న ఇటువంటి వ్యాఖ్యలు రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వాన్ని మరింత బలహీనంగా చూపిస్తున్నాయి. జాతీయ భావాలు బలంగా ఉన్న ఈ రోజుల్లో, ప్రధానిని ఉగ్రవాదితో పోల్చడం సామాన్య ఓటర్లకు మింగుడుపడటం లేదు.కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఏ సిద్ధాంతంపై నడుస్తోంది? ఏ వర్గాల కోసం పోరాడుతోంది? అనే విషయంలో ప్రజలకే కాదు, ఆ పార్టీ శ్రేణులకు కూడా స్పష్టత లేదు. బీజేపీ హిందుత్వ కార్డును ఎదుర్కోవడానికి సాఫ్ట్ హిందుత్వ ను అనుసరించాలా లేక సెక్యులరిజం వైపు ఉండాలా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం కుప్పకూలుతున్నా, అగ్ర నాయకత్వం కేవలం ఢిల్లీలో కూర్చుని సోషల్ మీడియా వార్లకే పరిమితమవుతోంది. ఈ చేతకాని రాజకీయాల వల్ల రాహుల్ గాంధీ ఇమేజ్ బిల్డప్ అవ్వడం కంటే, మరింత చులకన అవుతోంది.జాతీయ స్థాయిలో బీజేపీకి ప్రత్యామ్నాయంగా నిలబడాల్సిన కాంగ్రెస్, రోజురోజుకూ ప్రాంతీయ పార్టీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే స్థితికి చేరుకుంది. 2029 సార్వత్రిక ఎన్నికల ముందు మహిళా రిజర్వేషన్ బిల్లుతో సహా లోక్‌సభ సీట్లను పెంచాలనే బీజేపీ కలకు బ్రేక్ పడింది. లోక్‌సభలో శుక్రవారం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. దీంతో మహిళా బిల్లుతో సహా మరో బిల్లును కేంద్రం ఉపసంహరించుకుంది. 2/3 వంతు మద్దతును ఎన్డీయే ప్రభుత్వం కూడగట్టలేకపోయింది. బయట నుంచి చూస్తే ఇది బీజేపీకి ఘోర పరాజయంగా కనిపించవచ్చు, కానీ రాజకీయంగా ఇది బీజేపీకి విజయమే అని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ మొత్తం ఎపిసోడ్‌లో "ఓడిపోయి బీజేపీ గెలిచింది. గెలిచి కాంగ్రెస్ ఓడిపోయింది" అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. లోక్‌సభలో బిల్లుకు వ్యతిరేకంగా ఓట్లు పడిన తర్వాత, కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు మాట్లాడుతూ.. ఒక చారిత్రాత్మక బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని విమర్శించారు. మహిళా బిల్లును అడ్డుకున్నారని మండిపడ్డారు. అయితే, తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.బీజేపీకి సంఖ్యా బలం లేదని ముందే తెలుసు. కానీ ప్రతిపక్షాల నుంచి మద్దతు వస్తుందని ఊహించారు. ఒక వేళ ఓడిపోతే ప్లాన్-బికి కూడా బీజేపీ సిద్ధంగా ఉంది. ఇప్పుడు గెలిచినా, ఓడినా క్రెడిట్ మొత్తం బీజేపీ ఖాతాలోకే వెళ్లినట్లయింది. "మహిళా రిజర్వేషన్లకు ప్రతిపక్షాలు, కాంగ్రెస్ వ్యతిరేకం" అని బీజేపీ ఒక రాజకీయ నినాదాన్ని సృష్టించబోతోంది. పశ్చిమబెంగాల్, తమిళనాడు ఎన్నికల ముందు ఇది ఎంతో కొంత ప్రభావం చూపించే అంశంగా మారింది. గురువారం లోక్‌సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఈ బిల్లును వ్యతిరేకించే వారిని



దేశంలో మహిళలు క్షమించరని చెప్పారు.ఇక ఇప్పటి నుంచి ప్రతిపక్షాలను ముఖ్యంగా కాంగ్రెస్‌పై బీజేపీ విరుచుకుపడుతుంది. కాంగ్రెస్, ఇండీ కూటమి బిల్లుకు వ్యతిరేకమనే ఒక వాదనను ప్రజల్లోకి తీసుకెళ్తుంది. 2010లో మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించి సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీలు రాజకీయంగా కొంత కాలం దెబ్బతిన్నాయి. 2010లో అప్పటి మన్మోహన్ సింగ్ సర్కార్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును తీసుకువచ్చింది. ఎస్పీ అధినేత ములాయం సింగ్ యాదవ్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌లు వ్యతిరేకించారు.ప్రతిపక్షాలు బీజేపీ ప్రవేశపెడుతున్న బిల్లులు రాజ్యాంగ వ్యతిరేకమని, దేశ రాజకీయ స్వరూపాన్ని మార్చే కుట్ర అని రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాదిస్తున్నారు. వీటన్నింటిని పక్కన పెట్టి బీజేపీ మాత్రం కాంగ్రెస్ మహిళా వ్యతిరేకమనే నేరెటివ్‌ను తయారు చేస్తుంది. మొత్తానికి బీజేపీ బిల్లుల విషయంలో ఓడిపోయినప్పటికీ, రాజకీయ వ్యూహాల్లో మాత్రం గెలిచిందని చెబుతున్నారు.

# పెట్రోల్ ధరలు పెరుగుతాయా.. తగ్గుతాయా ?

**ముంబై, ఏప్రిల్ 24:**పశ్చిమాసియా యుద్ధం కారణంగా దేశంలో చమురు కొరత నెలకొంది. ఇప్పటికే ఎల్పీజీ ధరను కేంద్రం పెంచింది. యుద్ధం ముగిసే సూచనలు కనిపించడం లేదు. సీజ్‌ఫైర్ కుదిరినా శాశ్వత శాంతి ప్రయత్నాలు ఫలించడం లేదు. మరోవైపు హర్మ్యూజ్‌లో ఇప్పుడు అమెరికా పట్టు సాధించింది. ఈ నేపథ్యలో చమురు ధరలు పెరుగుతాయని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కేంద్ర పెట్రోలియం శాఖ అధికారులు పెట్రోల్, డీజిల్ ధరల పెంపు గురించి వ్యాప్తమైన ఆందోళనలను తొలగించారు. ప్రభుత్వ స్థాయిలో అలాంటి ప్రతిపాదనలు లేవని ప్రకటించింది.సోషల్ మీడియాలో పెట్రోల ధరలు రూ.5 నుంచి 10 వరకు ధరలు పెరుగుతాయనే తప్పుడు సమాచారం వ్యాప్తి చెందింది. ఈ వార్తలు వాహనదారులు, వ్యాపారుల్లో టెన్షన్‌కు కారణమయ్యాయి. కేంద్రం ట్విట్టర్ ద్వారా తక్షణ స్పందించి, ఇలాంటి ప్రణాళికలు లేనటి వాస్తవాన్ని ప్రకటించింది.40 ఏళ్లుగా ఇంధన ధరల్లో మార్పు లేకుండా ఉన్న ఏకైక దేశం భారత్. అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు 70--80 డాలర్ల మధ్య ఊపందుకున్నా, ప్రభుత్వం పోషక విధానాలతో పౌర భారాన్ని తగ్గించింది. ఈ స్థిరత్వం వాహన రవాణా,




వ్యవసాయం, చిన్న వ్యాపారాలకు మేలు చేస్తోంది.ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు 20--30 శాతం పెరిగిన సమయంలో భారత్ ప్రభుత్వం పౌరాభివృద్ధి దృష్ట్యా చర్యలు తీసుకుంటోంది. డీజిల్‌పై వెయ్యి కోట్ల సబ్సిడీ, పెట్రోల్‌పై పన్ను తగ్గించి ధరలను అదుపులో ఉంచింది. దీంతో వీలయినంత తక్కువ ధరలతో పౌరులకు అందిస్తున్నారు.తప్పుడు ప్రచారంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. తాజాగా ప్రభుత్వం ముందస్తు సమాచారంతో అనవసర భయాలను నివారిస్తోంది. ఆర్థిక స్థిరత్వం కోసం ఇంధన విధానం మరింత బలపడుతుందని అంచనా.

RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

## ఇష్టం లేని గర్భం కొనసాగించాలని బలవంతం చేయలేము

**15 ఏళ్ల బాలిక కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు**



ఏడు నెలల గర్భాన్ని తొలగించుకునేందుకు 15 ఏళ్ల బాలికకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఒక మహిళను మరీ ముఖ్యంగా బాలికను బలవంతం చేయలేమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. అలా బలవంతం చేసే హక్కు ఏ న్యాయస్థానానికి లేదని స్పష్టంచేసింది. పుట్టబోయే బిడ్డ కంటే గర్భం కొనసాగించే విషయంలో ఆ మహిళ తీసుకునే నిర్ణయానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఇష్టం లేకుండా ఆ బాలిక తన గర్భాన్ని కొనసాగిస్తే అది ఆమె మానసిక ఆరోగ్యం, విద్యావకాశాలు, సామాజిక స్థితిగతులపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఒక బిడ్డకు జన్మనిచ్చే విషయంలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ ఆమెకు ఉండాలి. ఒక అవాంఛిత గర్భాన్ని కొనసాగించమని మహిళను ఒత్తిడి చేయడం అంటే.. ఆమె రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుంది అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది.


## రిపోర్టర్లు కావలెను

ఈ క్రింది పోస్టులకు అనుభవజ్ఞులు కావలెను

సబ్ ఎడిటర్లు - 02
బ్యూరో చీఫ్ (ఉమ్మడి వరంగల్ జిల్లా) - 01
స్టాఫ్ రిపోర్టర్లు - 06 (జనగాం, మానుకోట, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ)
అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ - 01
యాడ్ ఆఫీసర్స్ - 02
సర్క్యులేషన్ ఆఫీసర్ - 01
అనుభవాన్ని బట్టి వేతనం ఇవ్వబడును.

ఇంకెందుకు ఆలస్యం...
9347332442, 8096677136 నంబర్‌కు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




## తెరుచుకున్న కేదార్‌నాథ్ దేవాలయం..

**తొలి రోజే పోటెత్తిన భక్తులు**

**డెహ్రాడూన్, ఏప్రిల్ 24:** చార్‌ధామ్ యాత్రలో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు బుధవారం తెరుచుకున్నాయి. గఢ్‌వాల్ హిమాలయాల పర్వత శ్రేణిలోని ఈ ఆలయానికి తొలి రోజే భక్తులు పోటెత్తారు. వేలాదిగా భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ఒకానొక దశలో భక్తులను కట్టడి చేయడం ఆలయ సిబ్బందికి కష్టతరంగా మారింది. మరో వైపు స్వామి వారి దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఈ సందర్భంగా భక్తులు నిబంధనలు అతిక్రమిస్తూ.. ఒక క్యూ లైన్ నుంచి మరో క్యూ లైన్‌లోకి చొరబడుతున్నారు. దాంతో వారి మధ్య ఘర్షణ, వాగ్వివాదం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఆరు నెలల తర్వాత.. ఏప్రిల్ 22వ తేదీన ఈ కేదార్‌నాథ్ దేవాలయం తెరుచుకుంది. మరో ఆరు నెలల పాటు ఈ దేవాలయం తెరిచి ఉంచుతారు. ఈ ఏడాది - మిగతా5లో

## వన్ మ్యాన్ ఆర్మీయేనా...



**హైదరాబాద్, ఏప్రిల్ 24:**తెలంగాణ అధికార పార్టీ కాంగ్రెస్‌లో వన్ మ్యాన్ -ఆర్మీ-గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనిపిస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఆయన శ్రమించారు. ఇదే.. ఆయనకు ఎంతో మంది సీనియర్లను కూడా పక్కన పెట్టి.. ముఖ్యమంత్రి పీఠం దక్కేలా చేసిందన్న వాదన ఉంది. ఎన్నికల వరకు రేవంత్ దూకుడును అందరూ సమర్థించారు. బలమైన బీఆర్ ఎస్ పార్టీని నిలువరించేందుకు అందరూ.. అప్పట్లో సర్దుకు పోయారు.కానీ, పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా సీఎంగా రేవంత్ రెడ్డి వన్ మ్యాన్ ఆర్మీగా వ్యవహరించడం.. తెలిసిందే. హైడ్రా వంటి కీలక వ్యవస్థను ఆయన తీసుకువచ్చారు. అదేసమయంలో ఆయన రైజింగ్ తెలంగాణ, ఫ్యూచర్ సిటీ వంటివాటిని కూడా తెరపైకి తెచ్చారు. 3 ట్రిలియన్‌ల ఆర్థిక శక్తిగా తెలంగాణను డెవలప్ చేస్తామని కూడా చెబుతున్నారు. ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. అభివృద్ధి అనేది.. అందరూ స్వాగతిస్తారు. కానీ, క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంకు రాలాలంటే.. - మిగతా5లో

## కొత్త AI 'మిథోస్' కలకలం..

**బ్యాంకర్లకు నిర్మలా సీతారామన్ హెచ్చరిక**

**'క్లాడ్ మిథోస్' అనే కొత్త AI సైబర్ భద్రతకు ముప్పుగా మారిందన్న ఆందోళనలు**

**నిర్మలా సీతారామన్ బ్యాంకర్లతో ఉన్నతస్థాయి సమావేశం**

**దశాబ్దాల నాటి లోపాలను సైతం ఈ AI గుర్తించగలదని నిపుణుల హెచ్చరిక**

**ముప్పును ఎదుర్కొనేందుకు పటిష్ఠమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని బ్యాంకులకు ఆదేశం**



"క్లాడ్ మిథోస్" అనే అత్యంత శక్తిమంతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్ వల్ల భారత బ్యాంకింగ్ రంగానికి పొంచి ఉన్న సైబర్ ముప్పుపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం వివిధ బ్యాంకుల అధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొన్నారు. ఆంత్రోపిక్ అనే **AI** స్టార్టప్ అభివృద్ధి చేసిన 'క్లాడ్ మిథోస్' సైబర్ భద్రత విషయంలో అత్యంత అధునాతనమైనదిగా పేరుపొందింది. మనుషులు గుర్తించడంలో విఫలమైన వేలాది సైబర్ భద్రతా లోపాలను ఇది కనుగొన్నట్లు సమాచారం. కొన్ని ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో 27 ఏళ్లుగా ఉన్న లోపాలను కూడా ఇది బయటపెట్టింది. అందుకే దీన్ని సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదు. ఒకవేళ ఇది చెడు ఉద్దేశాలున్న వారి చేతికి చిక్కితే, అధునాతన హ్యాకింగ్ సామర్థ్యాలు పొందినట్లేనని ఆంత్రోపిక్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కొందరు అనధికారికంగా ఈ AIని యాక్సెస్ చేశారన్న వార్తలు ఆందోళన రేపుతున్నాయి. ఈ ముప్పు అసాధారణమైనదని, బ్యాంకులు, ఆర్థిక సంస్థల మధ్య అత్యంత జాగరూకత, సమన్వయం అవసరమని ఆర్థిక మంత్రిత్వ శాఖ 'ఎక్స్' వేదికగా పేర్కొంది. బ్యాంకులు తమ ఐటీ వ్యవస్థలను పటిష్ఠం చేసుకోవాలని, వినియోగదారుల డేటాను కాపాడేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్ ఆదేశించారు. ముప్పును నిజ సమయంలో గుర్తించి, దాని వివరాలను బ్యాంకులు, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ వంటి సంస్థల మధ్య పంచుకోవడానికి ఒక బలమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. తక్షణమే స్పందించేందుకు వీలుగా ఒక సమన్వయ సంస్థాగత యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ కు మంత్రి సూచించారు. కేవలం భారత్‌లోనే కాకుండా, అమెరికా ప్రభుత్వం కూడా 'మిథోస్' ముప్పుపై వాల్‌స్ట్రీట్ బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. మరోవైపు, ఈ ~~× వల్ల భారత ఆర్థిక రంగానికి ఎంత మేరకు ప్రమాదం ఉందనే అంశంపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **(RBI)** అధ్యయనం చేస్తున్నాయి.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

**: రాంచందర్ రావు**



**హైదరాబాద్, ఏప్రిల్ 24:** టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తుంది. ఆర్టీసీ సమ్మె సమస్యను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి.. తద్వారా రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చింది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసింది. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరం. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లతోపాటు వారి సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే ఈ దారుణ పరిస్థితి ఎదురైంది. శంకర్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయన కుటుంబానికి తగిన పరిహారం చెల్లించాలి. ఆర్టీసీ కార్మికులు ముందుగానే - మిగతా5లో

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో ఊరట



**హైదరాబాద్, ఏప్రిల్ 24 :** హైదరాబాద్‌లో 2011లో జరిగిన మిలీనియం మార్చ్ కేసుకు సంబంధించి తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై నమోదైన క్రిమినల్ కేసులను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో వారికి న్యాయపరంగా పెద్ద ఊరట లభించింది.


**మిలీనియం మార్చ్ కేసు నేపథ్యం..**

2011 మార్చిలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద మిలీనియం మార్చ్ పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. ఈ నిరసన కార్యక్రమం - మిగతా5లో

## ఇది రేవంత్ సర్కార్ చేసిన హత్యే

**శంకర్ గౌడ్ మృతిపై కేటీఆర్**

**కోటి రూపాయల పరిహారం చెల్లించాలి**



**హైదరాబాద్:**వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.ఆర్టీసి సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ గారి పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య. పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తోపాటు, బీఆర్ఎస్ నేతలు, ఆర్టీసి కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టుచేయడం చాలా దారుణం. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ రి కుటుంబసభ్యులు, ఆర్టీసి కార్మికుల విజ్ఞప్తిమేరకు ఆర్టీసి డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలని అన్నారు.కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం - మిగతా5లో

## ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ...

**లిఖితపూర్వక హామీకి జేఏసీ నేతల డిమాండ్**

**సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, లక్ష్మణ్**

**శంకర్ గౌడ్ మృతిపట్ల మంత్రులు, జేఏసీ నేతల సంతాపం**

**29 అంశాలకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపిన మంత్రులు**

**మూడు అంశాలపై అధ్యయనం చేయాలన్న మంత్రులు**



తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ కూడా హాజరయ్యారు. వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రులు, జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో అనాలోచిత నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు. కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు తెలిపారు. మిగిలిన మూడు అంశాలపై అధ్యయనం కోసం కొంత సమయం కావాలని అన్నారు. అయితే ఏయే డిమాండ్లు ఎప్పటిలోగా అమలు చేస్తారో లిఖితపూర్వక హామీ ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

**శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఉద్యోగం**

ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది.

## సజ్జనార్‌కు డీజీ ప్రమోషన్...

**- నెట్టింట వెల్లువెత్తుతున్న శుభాకాంక్షలు**

**పోలీసు అధికారి అయినా ప్రజల మనిషిగా గుర్తింపు -**

**సజ్జనార్ స్పెషాలిటీ ఏంటి?**



**హైదరాబాద్ ప్రతినిధి, అక్షర సవాల్:** తెలంగాణ ప్రభుత్వం ఆరుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్స్‌గా పదోన్నతి కల్పించింది. మహేశ్ భగవత్, స్వాతి లక్రా, వీవీ శ్రీనివాసరావు, చారు సిన్హా అనిల్ కుమార్, వీసీ సజ్జనార్ డీజీలుగా ప్రమోట్ అయ్యారు. ప్రస్తుతం వీరంతా ఏడీజీలుగా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ ఆరుగురిలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రమోషన్‌పై మాత్రం మిగతా4లో

## ఎండల దాహానికి గీసుగొండలో చల్లని స్పందన...చలివేంద్రం ప్రారంభం



**గీసుగొండ, ఏప్రిల్ 24 । అక్షర సవాల్:** మండుటెండల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు గీసుగొండ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా తీసుకున్న ఈ చర్యకు స్థానికంగా మంచి స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోలు రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ కోట ప్రమోద్, వార్డ్ సభ్యులు పాకనాటి మధు, పసుల మాధవి పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ స్థాయిలో సేవలందిస్తున్న అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సహకారం అందించారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ఎండకాలంలో ఉపశమనం కలిగించనుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గుగులోత్ పోరిమ్మ మృతికి
# సర్పంచ్ దంపతుల నివాళి

**వరంగల్ , అక్షర సవాల్:** వరంగల్ జిల్లా సంగెం మండలం పెద్ద తండ గ్రామ పంచాయతీకి చెందిన గుగులోత్ పోరిమ్మ అకాల మరణం చెందారు. శుక్రవారం ఉదయం పోరిమ్మ పార్థివదేహాన్ని డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గుగులోత్ వినోద రవీందర్ నాయక్ దంపతులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం చెప్పారు.

## వరంగల్‌లోని వేంకటేశ్వర బధిరుల పాఠశాలను సందర్శించిన టీటీడీ జేఈఓ డాక్టర్ శరత్

**జూనియర్ అసిస్టెంట్ చరణ్ సింగ్‌ను సన్మానించిన జేఈఓ**



**హన్మకొండ ప్రతినిధి, అక్షర సవాల్:** తిరుమల తిరుపతి దేవస్థానం జేఈఓ (హెల్త్ అండ్ ఎడ్యుకేషన్) డాక్టర్ శరత్ గురువారం వరంగల్‌లోని శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జేఈఓ మాట్లాడుతూ విద్యార్థులందరికీ అతి త్వరలో హియరింగ్ ఎయిడ్స్ అందిస్తామని, కొత్త భవన నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకటి నుంచి పదవ తరగతి వరకు డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ఆవరణలో ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థి భాగస్వామ్యంతో మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం ఆఫీస్ సిబ్బంది పి. చరణ్ సింగ్ (జూనియర్ అసిస్టెంట్)ను జేఈఓ డాక్టర్ శరత్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. లక్ష్మీ నర్సమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సజ్జనార్‌కు డీజీ ప్రమోషన్...

- మొదటి పేజీ తరువాయి



సోషల్ మీడియాలో భారీ చర్చ జరుగుతోంది. నెటిజన్లు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు చెబుతున్నారు. తెలంగాణ నెటిజన్లే కాకుండా దేశ విదేశాల్లోని తెలుగువారు, ఆయన సొంత రాష్ట్రం కర్ణాటకకు చెందిన వారు కూడా సజ్జనార్‌పై విషెస్ వర్షం కురిపిస్తున్నారు. ఒక పోలీసు కమిషనర్‌కు పదోన్నతి కల్పించాక ఇంత భారీ స్థాయిలో స్పందన రావడం ఇదే తొలిసారి అంటున్నారు.

**అసలు సజ్జనార్ స్పెషల్ ఏంటి?**

ఎస్పీగా, ఆర్టీసీ ఎండీగా, హైదరాబాద్ సీపీగా ఆయ పనిచేసిన ప్రతి చోటా సజ్జనార్ తనదైన ముద్ర వేశారు. తీసుకున్న నిర్ణయాలు, వేసిన అడుగులు ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి. మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం మహిళా లోకాన్ని ఆయనవైపు చూసేలా చేసింది. ఆర్టీసీ ఎండీగా ఉన్నప్పుడు ప్రజలతో నేరుగా సంబంధం లేని ఆ పోస్టును ప్రజలకు చేరువ చేశారు. చిన్న సమస్య వచ్చినా స్వయంగా స్పందించేవారు. హైదరాబాద్ కమిషనర్‌గా డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అన్నింటికీ మించి సాధారణ ప్రజలకు పోలీసు కమిషనర్ కార్యాలయాన్ని చేరువ చేశారు. ఎవరైనా స్వేచ్ఛగా కార్యాలయంలోకి వచ్చి ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియా ద్వారా ప్రజలతో టచ్‌లో ఉండటం సజ్జనార్ ప్రత్యేకత. సమయం, సందర్భం ఏదైనా వెంటనే సోషల్ మీడియాకు కనెక్ట్ అవుతారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తారు. ఇవన్నీ ప్రజలకు, సజ్జనార్‌కు మధ్య బాండింగ్ పెంచాయి. అందుకే సాధారణంగా వచ్చే ప్రమోషనే అయినా ఆయనపై ప్రశంసల జల్లు కురుస్తోంది. "పోలీస్ అంటే భయం కాదు, భరోసా" అనే నమ్మకాన్ని సజ్జనార్ ప్రజల్లో కలిగించారని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి
# బీజేపీ అండగా ఉంటుంది

### న్యాయం జరిగేలా చూస్తా - బండి సంజయ్ హామీ...
### శంకర్ గౌడ్ భౌతిక దేహానికి నర్సంపేటలో కేంద్రమంత్రి బండి సంజయ్ నివాళి...





**వరంగల్ ప్రతినిధి, అక్షర సవాల్:** ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందిన ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నర్సంపేటకు చేరుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్, శంకర్ గౌడ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శంకర్ గౌడ్ అమర్ రహే..అంటూ నినదించి కార్మికులతో కలిసి సంతాపం తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ మరణం చాలా బాధాకరం. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడమే ఈ దుర్ఘటనకు కారణం. బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది. ప్రభుత్వ స్థాయిలో న్యాయం జరిగేలా నేను వ్యక్తిగతంగా చొరవ తీసుకుంటాను. శంకర్ గౌడ్ త్యాగం వృథా కానివ్వం అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌తో చర్చించిన కేంద్రమంత్రి, శంకర్ గౌడ్ కుటుంబానికి తగిన న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీస్ యంత్రాంగం సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, నర్సంపేట మండల నాయకులు, రాష్ట్ర స్థాయి పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రకటించారు.

# ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం..

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**





**హన్మకొండ ప్రతినిధి, అక్షర సవాల్:** పేదింటి ప్రజల కలను నెరవేరుస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి పథం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హన్మకొండ సమీకృత కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. న్యూ శాయంపేట తో పాటు ఇతర ప్రాంతాల కు చెందిన లబ్ధిదారులకు వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఇళ్ల మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ "పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు అందిస్తాం. దశలవారీగా అన్ని డివిజన్లలో లబ్ధిదారులను గుర్తించి మంజూరి పత్రాలు అందజేస్తున్నాం. ప్రజాపాలనలో ఇచ్చిన మాట ప్రకారం పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది" అని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, జక్కుల రవీందర్, దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్, మానస రాంప్రసాద్, విజయశ్రీ రజాలి , రంజిత్ రావు, బల్దియా డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా వివాహ వార్షికోత్సవం - పుట్టినరోజు వేడుకలు...

## బంజారా నాయకులు, కుటుంబ సభ్యుల సమక్షంలో సంబురాలు....





**హైదరాబాద్ ప్రతినిధి, అక్షర సవాల్:** హైదరాబాద్ నగరం జూబ్లీహిల్స్ రోడ్ నెం.5, దుర్గా భవాని నగర్, ఖైరతాబాద్ కాలనీలో ఏప్రిల్ 23, 2026న వివాహ వార్షికోత్సవం, పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రామావత్ విష్ణు నాయక్, పద్మ బాయి దంపతుల 23వ వివాహ వార్షికోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అదే వేదికపై వారి కుమారుని 8వ పుట్టినరోజు వేడుకలు కూడా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ ఆర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్కి నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ బంజారా నాయకులు కృష్ణ నాయక్, గోవింద్ నాయక్, కొటేష్ నాయక్, శ్రీను నాయక్, దినేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. బస్తీ వాసులు, బంజారా సమాజ ప్రముఖులు, కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుక ఐక్యత, స్నేహభావం, కుటుంబ విలువలకు ప్రతీకగా నిలిచింది.

# 30న పిహెచ్ డి ప్రవేశాలకు మౌఖిక పరీక్షలు..



**వరంగల్, అక్షర సవాల్ :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో పిహెచ్ డి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 30న మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు పీఠాధిపతి డా. గడ్డం వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశ ప్రకటనలో భాగంగా ఈ మౌఖిక పరీక్షలు హైదరాబాద్ బాచుపల్లి లోని తెలుగు విశ్వవిద్యాలయం కేంద్ర కార్యాలయంలో ఏప్రిల్ 30 న మధ్యాహ్నం 12 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జానపద గిరిజన విజ్ఞానంపై జరిగే ఈ మౌఖిక పరీక్ష ద్వారా అభ్యర్థుల పరిశోధన సామర్థ్యం, సంబంధిత పరిశోధన అంశంపై అవగాహన, అకాడమిక్ ప్రతిభను సమగ్రంగా అంచనా వేస్తామని అన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్స్, గుర్తింపు పత్రాలు వెంట తీసుకురావాలని వెంకన్న సూచించారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం ...



**గీసుగొండలో ప్రజాప్రతినిధుల సమక్షంలో వేడుకలు**

**గీసుగొండ, ఏప్రిల్ 24 । అక్షర సవాల్:** పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గీసుగొండ గ్రామపంచాయతీలో శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించాయి. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రాముఖ్యత, గ్రామాభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్రపై నేతలు మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోలు రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ కోట ప్రమోద్, వార్డ్ సభ్యులు పాకనాటి మధు, పసువుల మాధవి, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిన్న మల్లారెడ్డి... ఇవాళ జీవన్ రెడ్డి..

**హైదరాబాద్, ఏప్రిల్ 24:**తెలంగాణ రాజకీయాల్లో మరో భారీ కుదుపు చోటుచేసుకోబోతుందా? బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు వరుసగా ఢిల్లీ బాట పట్టడం వెనుక అసలు వ్యూహం ఏమిటి నిన్న మాజీ మంత్రి మల్లారెడ్డి, నేడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కేంద్ర మంత్రులతో భేటీ అవ్వడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. మున్సిపల్ ఎన్నికల తర్వాత పార్టీకి అంటీముట్టనట్టుగా ఉంటున్న జీవన్ రెడ్డి, తాజాగా ఢిల్లీలో ప్రత్యక్షమవ్వడం ఆయన పార్టీ మార్పుపై వస్తున్న సంకేతాలకు మరింత బలం చేకూరుస్తోంది.కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నివాసంలో జీవన్ రెడ్డి ప్రత్యక్షమవ్వడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. కేవలం ఆయన ఒక్కరే వెళ్తే అది వ్యక్తిగత పర్యటన అనుకోవచ్చు, కానీ ఆర్మూర్ ప్రాంతానికి చెందిన బీజేపీ నేతలతో కలిసి ఆయన కేంద్ర మంత్రితో భేటీ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సాధారణంగా వ్యాపార పనుల కోసం అయితే స్థానిక ప్రత్యర్థి పార్టీ నేతలను తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. కానీ, బీజేపీ నేతలతో కలిసి మంతనాలు జరపడం చూస్తుంటే, ఆయన కాషాయ తీర్థం పుచ్చుకోవడం దాదాపు ఖాయమనే ప్రచారం జరుగుతోంది.మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం బీఆర్ఎస్ అధిష్టానంపై ఆయన కొంత అసంతృప్తితో ఉన్నారని, అందుకే గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని అనుచరులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ అగ్రనేతలతో టచ్‌లోకి వెళ్లడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.జీవన్



రెడ్డి రాజకీయ ప్రస్థానం నిజామాబాద్ జిల్లాలో అత్యంత కీలమైంది. న్యాయవాద వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఆయన, అనతి కాలంలోనే బలమైన నేతగా ఎదిగారు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున ఆర్మూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. 2018 ముందస్తు ఎన్నికల్లోనూ తన పట్టు నిలుపుకుంటూ వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సమయంలో ఆయన అసెంబ్లీలో పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. కేసీఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా, పార్టీ గళాన్ని బలంగా వినిపించే నేతగా జీవన్ రెడ్డికి పేరుండేది. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల విషయంలోనూ ఆయన దూకుడుగా ఉండేవారు. 2023 ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు మారడం, వ్యతిరేక పవనాలు వీయడంతో ఆయన ఓటమి పాలయ్యారు. అప్పటి నుండి బీఆర్ఎస్ హైకమాండ్‌తో ఆయనకు గ్యాప్ పెరిగిందనే వాదనలు వినిపిస్తున్నాయి.ఒకవైపు మల్లారెడ్డి లాంటి సీనియర్ నేతలు, మరోవైపు జీవన్ రెడ్డి వంటి యువ నేతలు బీజేపీ వైపు చూడటం గులాబీ పార్టీకి పెద్ద దెబ్బేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ నేతలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం, తమ వ్యాపార సామ్రాజ్యాలను కాపాడుకోవడానికి బీజేపీని సురక్షితమైన వేదికగా భావిస్తున్నట్లు కనిపిస్తోంది.వ్యాపార పనుల కోసమే ఢిల్లీకి వెళ్లామని నేతలు చెబుతున్నప్పటికీ, అందులో రాజకీయ కోణం లేదని కొట్టిపారేయలేం. ముఖ్యంగా ఆర్మూర్ బీజేపీ నేతలతో కలిసి జీవన్ రెడ్డి ప్రహ్లాద్ జోషిని కలవడం, రాబోయే రోజుల్లో నిజామాబాద్ జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయని స్పష్టమవుతోంది.ఏది ఏమైనా, జీవన్ రెడ్డి అధికారికంగా బీజేపీ కండువా కప్పుకోవడం ఇక కేవలం లాంఛనమేనని ఆర్మూర్ రాజకీయ వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్న మాట. ఒకవేళ ఆయన బీజేపీలో చేరితే, నిజామాబాద్ రాజకీయాల్లో పాత మిత్రులు కొత్త శత్రువులుగా మారే అవకాశం ఉంది.

# అనవసర వివాదాలు...

**హైదరాబాద్, ఏప్రిల్ 24:**మనదేశంలో ఎన్నో రాష్ట్రాలు ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా ఉన్నాయి. వీటన్నింటికీ లేని గొప్ప నేపథ్యం తెలంగాణ రాష్ట్రానికి ఉంది. ఎందుకంటే మిగతా రాష్ట్రాలు ఎటువంటి ఉద్యమ నేపథ్యం లేకుండా ఏర్పడ్డాయి. తెలంగాణ రాష్ట్రం మాత్రం ఉద్యమాలు చేస్తే.. ప్రాణాలను తృణప్రాయంగా వదిలేస్తే వచ్చింది. ఆందోళనలు, నిరవధిక నిరాహార దీక్షలు, మిలియన్ మార్చ్ లు, వంటా వార్పు లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో చేస్తేనే తెలంగాణ సాకారమైంది.స్వీయ అస్తిత్వ కాంక్ష అనేది తెలంగాణ మట్టిలోనే ఉంది. అందుకే ఇక్కడ రాజకీయ చైతన్యం.. సామాజిక చైతన్యం.. ప్రజలలో ధిక్కారస్వభావం అధికంగా ఉంటాయి.. కాళోజి నారాయణరావు.. జయశంకర్.. పోటు కృష్ణమూర్తి.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది ఉద్యమకారుల వారసత్వం తెలంగాణ లో ప్రతి ప్రాంతంలో కనిపిస్తూనే ఉంటుంది. తెలంగాణ ఉద్యమం ఏర్పడేందుకు ప్రధాన కారణం ఆంధ్ర పాలకుల దోపిడి.. వివక్ష.. వీటినుంచి తెలంగాణ తనను తాను కాపాడుకొనేందుకు అనేక రకాలుగా ఉద్యమాలు చేయాల్సి వచ్చింది. ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వచ్చింది. చివరికి తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇటువంటి వాతావరణం మళ్లీ కనిపిస్తుంటే ఇంతకంటే దారుణం మరొకటి ఏమి ఉంటుంది.నాడు తెలంగాణ ఉద్యమం తీవ్రంగా సాగుతున్నప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాకను తీవ్రంగా నిరసిస్తూ మహబూబాబాద్ లో తెలంగాణ ఉద్యమకారులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. కానీ అటువంటి జగన్మోహన్ రెడ్డిని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్ కు తోడుకొని వచ్చారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి కెసిఆర్ హాజరయ్యారు. అప్పట్లో చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ పేరుతో జగన్మోహన్ రెడ్డికి కెసిఆర్ సహాయం చేసినట్టు వార్తలు వచ్చాయి. అంతేకాదు రాయలసీమ ను బంగారు తునక చేస్తానని.. తెలంగాణ నుంచి ఎంత నీటినైనా సరే ఇస్తానని కేసీఆర్ ప్రకటించారు.. అంతేకాదు పోతిరెడ్డిపాడు వెడల్పుకు సహకరించారు. ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ జమానాలో ఆంధ్ర ప్రాంతానికి అనుకూలంగా చాలా జరిగాయి.. నాడు జాతీయ పార్టీ ఊహల్లో తేలియాడుతూ.. దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆరాటంలో కేసీఆర్ చాలా చేశారు. చివరికి తనే కామారెడ్డిలో ఓడిపోయారు.ఇప్పుడు ఇదే కేసీఆర్




సరికొత్త పల్లవి అందుకున్నారు.. నాడు తెలంగాణ ఉద్యమంలో తాను కరీంనగర్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తే.. తన మీద కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జీవన్ రెడ్డిని ఇప్పుడు భారత రాష్ట్ర సమితిలో చేర్చుకున్నారు. ఆయనకు ఏకంగా పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు. అంతేకాదు ఆయనను గొప్ప నాయకుడిగా పేర్కొన్నారు. నాడు ఇదే ఎన్నికల్లో తనకు వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే ముఖ్యమని.. తెలంగాణ ఉద్యమంతో ఏం సంబంధం అని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు తరచూ చంద్రబాబును.. రేవంత్ రెడ్డిని ఇష్టానుసారంగా తిట్టే కేసీఆర్.. నాడు తన మీద వ్యతిరేకంగా పోటీ చేసిన జీవన్ రెడ్డిని పార్టీలోకి ఎలా ఆహ్వానిస్తారనేది ఇక్కడ గమనించదగ్గ విషయం.రేవంత్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల మీదికి రైఫిల్ తీసుకుని వెళ్ళాడు.. ఉద్యమకారులను తిట్టాడు.. ఆంధ్ర పార్టీలో పని చేశాడు.. అంటూ విమర్శిస్తున్న గులాబీ పార్టీ నేతలు.. జీవన్ రెడ్డి రాకను ఏ విధంగా సమర్థించుకుంటారో చెప్పాల్సి ఉంది.ఇక రేవంత్ రెడ్డి విషయానికి వస్తే.. నాడు ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు అతిగతి లేదు. తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమ గేయాన్ని రాష్ట్ర గేయంగా మార్చినప్పటికీ.. ఇంకా చేయాల్సిన పనులు చాలానే ఉన్నాయి. నాడు జీవన్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా పోటీలో ఉన్నప్పుడు ప్రచారం చేసింది రేవంత్ రెడ్డి. ఆయనను గొప్ప నాయకుడిగా పేర్కొంది కూడా రేవంత్ రెడ్డినే. ఇప్పుడు అదే రేవంత్ రెడ్డి జీవన్ రెడ్డిని విమర్శించారు. జీవన్ టోన్ అంటూ మండిపడ్డారు. అంతేకాదు జగిత్యాల నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి గెలిచిన డాక్టర్ సంజయ్ కుమార్ ను గొప్ప నాయకుడిగా అభివర్ణిస్తున్నారు..వాస్తవానికి కెసిఆర్, రేవంత్ మాట్లాడుతున్న మాటలు తెలంగాణ ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. సోషల్ మీడియా ఇప్పుడు బలంగా ఉంది కాబట్టి గతంలో ఈ నాయకులు మాట్లాడిన మాటలను.. ఇప్పుడు మాట్లాడిన మాటలను ఒకసారి బేరీజు వేసుకుంటే అవసరాలకు తగ్గట్టుగానే ఉన్నాయి. వారి పార్టీలో ఉన్నప్పుడు ఒక విధంగా.. పార్టీ నుంచి వెళ్లిపోయిన తర్వాత మరొక విధంగా మాట్లాడటం పట్ల ప్రజలు ఈసడించుకుంటున్నారు. చివరిగా జగిత్యాల సభలో కేసీఆర్ చెప్పినట్టు దళిత బంధు లక్ష కుటుంబాలకు రాలేదు. చివరికి స్టేషన్ ఘన్ పూర్ నాటి ఎమ్మెల్యే రాజయ్య దళిత బంధు పథకాన్ని తనకు అనుకూలంగా మార్చుకుంటే.. పత్రికలలో కథనాలు రావడంతో ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించాల్సి వచ్చింది. దీనిని బట్టి నాడు కేసీఆర్ అమలు చేసిన పథకాలు ఎంత గొప్పగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లా సభలో చెప్పినట్టు అందరి రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ కాలేదు. కొందరి రైతులకు రైతు భరోసా డబ్బులు కూడా బ్యాంకులు ఇవ్వకుండా రుణాలలో మినహాయించుకున్నాయి.. ఏతావాతా చెప్పేది ఏంటంటే.. కెసిఆర్ కోరుకున్నట్టుగా బంగారు తెలంగాణ కాలేదు. రేవంత్ రెడ్డి చెబుతున్నట్టుగా రైజింగ్ తెలంగాణ ఏర్పడలేదు.

# కలబడి.. నిలబడి..
# ధీరత్వానికి ప్రతీక కవిత..

## నేడే పార్టీ ప్రకటన - తెలంగాణ అస్తిత్వమే పునాదిగా కొత్త రాజకీయ పార్టీ

**అక్షర సవాల్ ప్రతినిధి, హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయం మొదలుకాబోతోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రకటించేందుకు రెడీ అయ్యారు. ఈ నెల 25న పార్టీ ప్రకటన ఉండనుంది.

**25న పార్టీ ప్రకటన..**

తెలంగాణ అస్తిత్వమే పునాదిగా.. సర్వోదయ తెలంగాణే లక్ష్యంగా అడుగులు వేయబోతున్నారు. యువతరానికి ఆశాదీపంలా కొత్త పార్టీని ప్రస్థించడం, పోరాటం, పరివర్తనమే లక్ష్యం. కొత్త వెలుగు.. కొత్త రాజకీయాలంటూ గతంలోనే ప్రకటన ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా కార్యాచరణ ఉంటుందని స్పాట్ పాలిటిక్స్‌లో లీకు వచ్చింది.

**తెలంగాణ భవిష్యత్ మార్చే దారి దీపంలా..**

కవిత తన రాజకీయ జీవితాన్ని ఉద్యమంలో స్వాతంత్ర్య పోరాటం లాగా ప్రారంభించారు. తెలంగాణ భవిష్యత్తును మార్చే దారి దీపంలా కవిత ముందుకు వెళ్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**జాగృతి నుంచి.. నేటి వరకు..**



2006లో అమెరికా నుంచి వచ్చి తెలంగాణ జాగృతి కార్యక్రమం ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. 2014లో నిజామాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో ఓటమి చవిచూశారు. 2020లో శాసనమండలికి ఎన్నికయ్యారు. 2022లో అరెస్టు, 2024లో బెయిల్. 2024 ఏప్రిల్‌లో కడిగి సేసిన చేనుగా రాజకీయాల్లోకి రీఎంట్రీ ఇచ్చారు. 2025లో కొత్త పార్టీ ప్రకటనకు సిద్ధమయ్యారు.

**ముస్తాబైన సభాప్రాంగణం..**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ముదుచింతల్‌లో జరగనున్న పార్టీ బహిరంగ సభా ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు చేశారు. 256 ఎకరాల విస్తీర్ణంలో 10 గంటలకు సభ ప్రారంభం కానుంది.

**శివంగిలా కొట్లాడుతూ..**

కలబడితేనే కదిలే ప్రపంచం అనే నినాదంతో శివంగిలా కొట్లాడుతూ వచ్చారు. అన్యాయాన్ని ఎదిరించే నైజం, వారసత్వం ఆమె సొంతం. ఒక మహిళా నాయకురాలిగా, తెలంగాణ ఉద్యమకారిణిగా కవిత తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## వన్ మ్యాన్ ఆర్మీయేనా...

- మొదటి పేజీ తరువాయి

మాత్రం.. కలివిడి ముఖ్యం.నాయకులు ఎవరైనా.. కార్యకర్తలు ఎక్కడైనా కలివిడిగా ఉంటేనే.. పార్టీ పరంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుంది. ఈ విషయంలో రేవంత్ చర్యలు ఆశించినట్టుగా లేవన్నది పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చ. ఒకప్పుడు రేవంత్ రెడ్డిని సమర్థించిన నాయకులు కూడా.. ఇప్పుడు తెరమరుగవుతున్నారు. తమ అభిప్రాయాలను చెబుతున్నారు. తాజాగా జీవన్ రెడ్డి పార్టీని వదిలి వెళ్లిపోయిన తర్వాత.. ఆన్ లైన్ ఛానెళ్లు కొందరు.. సీనియర్లను కలిసినప్పుడు.. రేవంత్ రెడ్డి వ్యవహారంపై వారు సూటిగా స్పందించారు."పార్టీ అంటే.. రేవంత్ ఒక్కరే అనుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు.. మండలస్థాయి నాయకులు కలివిడిగా ఉంటేనే.. నాడు అధికారంలోకి వచ్చాం. ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడుందో చెప్పండి." అని సీనియర్ మోస్ట్ నాయకుడు ఒకరు వ్యాఖ్యానించారు. ఇది ఈయన ఒక్కరి మాటే కాదు.. దాదాపు సీనియర్లుగా ఉన్న అందరి మాట కూడా ఇదే. ఒకవైపు.. బీఆర్ ఎస్ పుంజుకునేందుకు ప్రయత్నం చేస్తోందని.. కానీ.. కాంగ్రెస్‌లో ఒకే ఒక్క నాయకుడు అన్నట్టుగా రేవంత్ వ్యవహరిస్తున్నారని పెదవి విరుస్తున్నారు.అందరినీ కలుపుకొని పోవడంలోనూ.. అభిప్రాయ సేకరణలోనూ ఎలాంటి ప్రాధాన్యం లేకుండా పోయిందని ఆక్షేపిస్తున్నారు. "ఆయనకు నచ్చిన వారిని పదవులు ఇచ్చారు. ఇస్తున్నారు" అంటూ... కొందరు వేం నరేంద్రరెడ్డి వ్యవహారాన్ని తెరమీదికి తెస్తున్నారు. ఇలా.. చేయడం వల్ల.. వన్ మ్యాన్ ఆర్మీగా రేవంత్‌ను మెచ్చుకునేవారికి సంతోషమే అయినా.. క్షేత్రస్థాయిలో పార్టీ బలహీన పడిందని ఒకరిద్దరు చెప్పడం విశేషం.

### ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై
## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ కార్మికులు సమ్మెకు దిగినప్పుడు, భారతీయ జనతా పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసింది. అదే విధంగా, 2017 నుంచి ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం కూడా ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలు ఇప్పటికే అమలు చేసిన విషయం తెలిసిందే. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి. కార్మికుల ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. ఆర్టీసీ కార్మికులకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. వారి హక్కుల కోసం మేము పోరాటం కొనసాగిస్తున్నాం.. కొనసాగిస్తూనే ఉంటాం. ఆర్టీసీ కార్మికుల పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ నిలుస్తుంది. తెలంగాణ సమాజం మొత్తం కూడా ఈ పోరాటంలో కార్మికుల పక్షానే నిలుస్తోంది. అయితే, ఈ సందర్భంగా నేను ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.. ఎవరూ కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దు. మీ సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని' ఆ పార్టీ తెలంగాణ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.

## తెరుచుకున్న కేదార్‌నాథ్ దేవాలయం..

- మొదటి పేజీ తరువాయి

నవంబర్ 11వ తేదీన ఈ దేవాలయాన్ని మూసివేస్తారు. శీతాకాలం ఈ ప్రాంతంలో భారీగా చలిగాలులు వీస్తాయి. ఈ నేపథ్యంలో ఆరు నెలల పాటు ఈ దేవాలయాన్ని మూసివేయనున్నారు. ఉత్తరాఖండ్‌లోని హిమాలయ పర్వతాల్లో ఏప్రిల్ 19వ తేదీన చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైంది. అక్షయ తృతీయ సందర్భంగా ఉత్తర కాశీ జిల్లాలోని గంగోత్రి, యమునోత్రి ఆలయాలను తెరిచారు. ఏప్రిల్ 22న రుద్రప్రయాగ్‌లోని కేదార్‌నాథ్, ఏప్రిల్ 23వ తేదీన చమోలీలోని బద్రీనాథ్ ఆలయాలను తెరిచారు. ఈ చార్‌ధామ్ యాత్ర కోసం వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో ఊరట

- మొదటి పేజీ తరువాయి

సమయంలో కొన్ని మీడియా వాహనాలు, కెమెరాలు, ఓబీ వ్యాన్లు ధ్వంసం అయ్యాయని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు సమయంలో ఆ ఉద్యమంలో పాల్గొన్న నేతలపై కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కేసు దర్యాప్తులో భాగంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసు రాజకీయంగా కూడా పెద్ద చర్చకు దారి తీసింది. అయితే, వీరు ప్రత్యక్షంగా ఘటనల్లో పాల్గొన్నారని చెప్పేందుకు తగిన ఆధారాలు లేవని వారి తరఫు న్యాయవాదులు వాదించారు.

**కోర్టులో వాదనలు..**

ఈ కేసులో న్యాయవాది రమణారావు వాదనలు వినిపిస్తూ, పిటిషనర్లకు ఈ ఘటనలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వారు ఆందోళనకు నాయకత్వం వహించినా, ఆస్తి నష్టం జరిగిన ఘటనలకు ప్రత్యక్ష బాధ్యత లేదని న్యాయస్థానానికి తెలిపారు. దీర్ఘకాల విచారణ అనంతరం, ఆయా ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. తాజా తీర్పులో, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో వారికి ఎలాంటి క్రిమినల్ బాధ్యత లేదని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో వారికి చట్టపరంగా పెద్ద ఊరట లభించింది.

## ఇది రేవంత్ సర్కార్ చేసిన హత్యే

- మొదటి పేజీ తరువాయి

కోటి రూపాయల పరిహారం చెల్లించాలి. అలాగే శంకర్ గౌడ్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.ఆర్టీసి కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నాం. అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసి కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోంది.ఆర్టీసిని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసి కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు.రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసి డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుంది. తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు. ఆర్టీసి కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని అన్నారు.

### రైల్వే శాఖ నిర్లక్ష్యం
## గేట్ వద్ద తృటిలో తప్పిన ప్రమాదం

సూళ్లూరుపేటలోని రైల్వే గేట్ వద్ద గురువారం రాత్రి పెను ప్రమాదం తప్పింది. రైలు సమీపిస్తున్న సమయంలో గేటు మూసే ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ అది పూర్తిగా మూసుకోకపోవడంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. గేటు సరిగా లాక్ అవకపోవడంతో కొంతసేపు వాహనదారులు ట్రాక్ సమీపంలోనే ఉండాల్సి వచ్చింది.అయితే అప్రమత్తంగా వ్యవహరించిన వాహనదారులు పరిస్థితిని గమనించి వెంటనే వెనక్కి తగ్గడంతో పెద్ద ప్రమాదం తప్పింది. క్షణాల వ్యవధిలోనే రైలు దూసుకువచ్చిన నేపథ్యంలో,ఈ ఘటన చూసిన వారిలో భయాందోళనలు నెలకొన్నాయి.స్థానికుల సమాచారం తో ఈ రైల్వే గేట్ వద్ద ఇలాంటి సాంకేతిక సమస్యలు తరచూ తలెత్తుతున్నాయని, గేటు మూసే వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం వల్ల ప్రతిరోజూ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ట్రాక్ దాటాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఈ సమస్య మరింత తీవ్రమవుతోందని చెబుతున్నారు.రైల్వే శాఖ నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని స్థానికులు మండిపడుతున్నారు.

## బకాయిల వేటలో
# ప్రజాప్రతినిధుల త్యాగం

**ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాల్లో కోత**



**హైదరాబాద్, ఏప్రిల్ 24:** రాష్ట్రంలోని పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెండింగ్ బకాయిలను తీర్చేందుకు ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. మంత్రులు,ఎమ్మెల్యేల జీతాల్లో 50 శాతం నిలిపివేసి , ఆ నిధులను రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాల కోసం మళ్లించాలని కేబినెట్ తీర్మానించింది. ఉద్యోగులకు అందాల్సిన బకాయిలపై మంత్రివర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, కేవలం 100 రోజుల్లోపు ఈ సమస్యను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుత గణాంకాల ప్రకారం, సాధారణ ఉద్యోగులకు 6,200 కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు 8,000 కోట్లు ర బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు మంత్రులు స్వచ్ఛందంగా తమ జీతాల్లో 50 శాతం వదులుకోవడానికి ముందుకొచ్చారు. ఇతర ప్రజాప్రతినిధుల జీతాలను కూడా దీనికి మళ్లించడంతో పాటు, ప్రత్యామ్నాయ నిధుల సమీకరణ మార్గాలను వెంటనే అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఇదే తరహాలో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇటీవల సంచలన నిర్ణయం తీసుకుంది. అక్కడ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తన జీతంలో 50 శాతం, మంత్రులు 30 శాతం, ఎమ్మెల్యేలు 20 శాతం మేర తమ జీతాలను ఆరు నెలల పాటు వాయిదా వేసుకున్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ప్రజలపై భారం పడకుండా, తామే ఆదర్శంగా నిలవాలని అక్కడి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు తెలంగాణలోనూ తీసుకున్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు తమ జీవితాంతం చేసిన సేవలకు ప్రతిఫలంగా అందాల్సిన డబ్బు కోసం ఏళ్ల తరబడి వేచి చూడటంపై కేబినెట్ విచారం వ్యక్తం చేసింది. ఆర్థిక వనరులను సమకూర్చుకుని, వచ్చే 100 రోజుల్లోపు పెండింగ్ బకాయిలన్నీ చెల్లించేలా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ పెద్దలే తమ జీతాలను వదులుకోవడానికి సిద్ధపడటం ద్వారా ఉద్యోగుల్లో నమ్మకాన్ని కలిగించే ప్రయత్నం చేస్తున్నారని భావిస్తున్నారు

## బీజేపీలో చేరడంపై స్పందించిన మల్లారెడ్డి కోడలు ప్రీతి



**హైదరాబాద్, ఏప్రిల్ 24**: గత కొంతకాలంగా మాజీ మంత్రి మల్లారెడ్డి బీజేపీలో చేరతారంటూ వస్తున్న వార్తలకు కోడలు ప్రీతి రెడ్డి( చెక్ పెట్టారు. ఈరోజు(శుక్రవారం) ఉదయం ప్రీతి రెడ్డి బీజేపీ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం ప్రీతి మాట్లాడుతూ.. తాను కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో టచ్‌లో ఉన్నది వాస్తవమే అని అన్నారు. అయితే బీజేపీలో చేరతానంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. సామూహిక వందేమాతర గీతాలాపన కోసం మోదీని కలిసి ఆహ్వానించినట్లు చెప్పారు. మోదీ వస్తే పెద్ద ఈవెంట్ అవుతుందన్నారు. అందులో భాగంగానే ఇవాళ బీజేపీ కార్యాలయంలో చంద్ర శేఖర్ తివారీని కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. 'మా మామ మల్లారెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉంటారు' అంటూ ప్రీతి రెడ్డి తేల్చిచెప్పారు. ఇటీవల కుటుంబసభ్యులతో సహా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మల్లారెడ్డి బీజేపీలో చేరబోతున్నారంటూ జోరుగా ప్రచారం జరిగింది. తాజాగా బీజేపీ కార్యాలయానికి ప్రీతి రెడ్డి రావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ప్రధానిని ఎందుకు కలిశారో చెప్పి.. ఈ ప్రచారానికి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టేశారు.

## ఆర్టీసీ సమ్మెను ప్రభుత్వం
# పట్టించుకోవడం లేదు


**: బండి సంజయ్**



**కరీంనగర్, ఏప్రిల్ 24:** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్‌అ న్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... 'ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కార్మికుడి ఆత్మహత్య.. ఇది ప్రభుత్వ హత్య' అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం బెదిరిస్తోందని ఆరోపించారు. ఇంత పెద్ద సమ్మె జరిగితే.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ చేసిన తప్పే.. కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కూడా ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టో 28వ పేజీలో ఆర్టీసీని విలీనం చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. రెండు పీఆర్సీలు చెల్లిస్తామని హామీ ఇచ్చారంటూ కాంగ్రెస్ మేనిఫెస్టోను కేంద్ర మంత్రి చదివి వినిపించారు. ఆర్టీసీ సమస్యలపై బీజేపీ పోరాడితే.. ఓటు కాంగ్రెస్‌కు వేశారని అన్నారు. 'మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో కోత విధిస్తే ఎంత వస్తుంది. ఆ డబ్బులు బఠానీలు కొనుక్కోవడానికి కూడా సరిపోవు. ఢిల్లీకి పైసల మూటలు పంపడం ఆపితే కార్మికులకు డబ్బులు ఇవ్వొచ్చు' అంటూ సర్కార్‌కు కేంద్ర మంత్రి హితవుపలికారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు తెలంగాణ నుంచే డబ్బులు వెళ్తున్నాయని ఆరోపించారు. మేనిఫెస్టోను ప్రధాని మోదీని అడిగి తయారు చేశారా అంటూ కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు .

## ఆర్టీసీ కార్మికులను రెచ్చగొట్టొద్దు..

**మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి**



**హైదరాబాద్, ఏప్రిల్ 24**: ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులు అధైర్యపడవద్దని.. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరుపుతోందని స్పష్టం చేశారు. కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలపాలన్నారు. ఆవేశంలో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.రాజకీయ పార్టీలు నిరసనలకు మద్దతు ఇవ్వడం వల్ల అభ్యంతరం లేదని.. కానీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదని మంత్రి తెలిపారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే ఘటనలు జరుగుతున్నాయని... నేతలు సంయమనం పాటించాలని పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది. సమ్మె కారణంగా అన్ని జిల్లాల్లోనూ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని ఆర్టీసీ జేఏసీ స్పష్టం చేసింది. బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# ఆర్టీసీ సమ్మెతో మెట్రో సేవలు



**హైదరాబాద్, ఏప్రిల్ 24:** ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుతో నగరంలో ప్రజా రవాణాకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం , రవాణా సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాయి. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు అద్దె బస్సులను సిద్ధం చేయడంతో పాటు, మెట్రో రైళ్ల రాకపోకల వేగాన్ని గరిష్ట స్థాయికి పెంచారుఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రయాణికుల కోసం తొలి రోజు సుమారు 1000 బస్సులను అద్దె ప్రాతిపదికనసిద్ధం చేశారు. వీటిలో 480 ఎలక్ట్రిక్ బస్సులు, 250 అద్దె బస్సులు , 270 ఇతర బస్సులు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిత్యం 30 లక్షల మంది ప్రజలు రవాణాపై ఆధారపడుతుండగా, సమ్మె కాలంలో రద్దీని తట్టుకోవడానికి కనీసం 2000 బస్సులు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఎల్బీ నగర్, ఉప్పల్, పటాన్ చెరు వంటి కీలక మార్గాల్లో అధిక సంఖ్యలో బస్సులు నడపాలని నిర్ణయించారు.ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేని తరుణంలో మెట్రో రైళ్లపై ఒత్తిడి పెరుగుతున్న దృష్ట్యా, హైదరాబాద్ మెట్రో రైల్ కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీ సమయాల్లో ప్రయాణికులు ఎక్కువ సేపు నిరీక్షించకుండా ఉండేందుకు రైళ్ల మధ్య సమయాన్ని తగ్గించారు.రద్దీ వేళల్లో (ఉదయం 8:00 -- 10:30, సాయంత్రం 5:00 -- 8:00) ప్రతి 3 నిమిషాల 40 సెకన్లకు ఒక రైలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. నాన్-పీక్ అవర్స్‌లో కూడా ప్రతి 4 నిమిషాల 20 సెకన్లకు ఒక రైలును నడపనున్నారు. సమ్మె కాలం మొత్తం 56 మెట్రో రైళ్లు నిరంతరాయంగా సేవలు అందించనున్నాయి.నగరంలో ఎంఎంటీఎస్ సర్వీసులను కూడా పెంచితే సబర్బన్ ప్రయాణికులకు మరింత వెసులుబాటు కలుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు , రోజూవారీ కూలీలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అన్ని రవాణా మార్గాలను సమన్వయం చేస్తోంది. మియాపూర్ - ఎల్బీ నగర్ కారిడార్‌లో సాధారణంగా పీక్ అవర్స్‌లో 3 నిమిషాల 40 సెకన్లకు ఒక రైలు, నాన్-పీక్‌లో 4 నిమిషాల 50 సెకన్లకు ఒక రైలు. ఇప్పుడు రోజంతా 4 నిమిషాల 20 సెకన్లకు ఒక రైలుగా ఉంటుంది. నాగోల్-రాయదుర్గ్ కారిడార్‌లో సాధారణంగా నాన్-పీక్‌లో 5 నిమిషాల 20 సెకన్లకు ఒక రైలు. ఇప్పుడు రోజంతా 3 నిమిషాల 40 సెకన్లకు ఒక రైలు ఉంటుంది. సాధారణంగా వారపు రోజుల్లో ఉదయం 8 నుండి 10:30 వరకు, సాయంత్రం 5 నుండి 8 వరకు మాత్రమే 56 రైళ్లు నడిపేవారు. నాన్-పీక్ అవర్స్‌లో 44 రైళ్లకు తగ్గించేవారు. సమ్మె కారణంగా ఇప్పుడు ఆ తగ్గింపు ఉండదు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాత్రి 11 గంటల తర్వాత కూడా మెట్రో సర్వీసులు పొడిగించే అవకాశాన్ని మెట్రో అధికారులు పరిశీలిస్తున్నారు.

# కేసీఆర్ లో కనిపించని జోష్....



**కరీంనగర్, ఏప్రిల్ 24:** కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నారు. ఆయన బయటకు వస్తే టైగరే.. అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు ఎలివేషన్లు ఇచ్చారు. గతంలో కేసీఆర్ తన మాటలతోనే ఉద్యమాన్ని రగల్చారు. అందుకే అందరూ అంచనాలు పెంచుకున్నారు. కానీ ఆ అంచనాలకు తగ్గట్లుగా స్పీచ్ లేదు.అంతకు మించి ఆయన పై ఆయనకు నమ్మకం తగ్గినట్లుగా స్పీచ్ ఉంది. తెలంగాణ ఉద్యమంలో తానేం చేశానో చెప్పుకునేందుకు ఎక్కువ సమయం తీసుకున్నారు. నమ్మకం లేనట్లుగా .. తానే వస్తానని చెప్పుకునేందుకు ఆసక్తి చూపారు. సీఎం సీఎం నినాదులు చేయించుకోవడం మరింత ఎబ్బెట్టుగా ఉంది.సాధారణంగా కేసీఆర్ సభ అంటే.. ఒక యుద్ధతంత్రంలా ఉంటుంది. కానీ, జగిత్యాలలో ఆయన తన పదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పుకోవడానికే ఎక్కువ సమయం వెచ్చించారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ అస్త్రంగా వాడుకుంటున్న 'మేడిగడ్డ' వైఫల్యంపై ఆయన గట్టిగా నోరు మెదపలేకపోవడం.. ఆయనలోని నైతిక స్థైర్యం దెబ్బతిన్నదనే సంకేతాలను పంపింది. ఒకప్పటి వాడివేడి విమర్శలు, వ్యంగ్యాస్త్రాలు ఈ సభలో పెద్దగా కనిపించలేదు. జనంతో మమేకమవ్వడం కేసీఆర్ శైలి. కానీ ఈసారి సభలో ఆయనకు, ప్రజలకు మధ్య ఒక స్పష్టమైన దూరం కనిపించింది. స్థానిక సమస్యల కంటే, హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న హైడ్రా కూల్చివేతల గురించి జగిత్యాల సభలో మాట్లాడటం ఏ రకమైన వ్యూహమో ఎవరికీ అర్థం కాలేదు.రేవంత్ రెడ్డి తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని నా చావు కోరుకుంటున్నారని కేసీఆర్ మాట్లాడటం వినేవాళ్లకూ ముఖ్యంగా కేసీఆర్ బాహుబలిగా భావించే క్యాడర్ కు కూడా అంత గొప్పగా అనిపించలేదు. సానుభూతి కోసం ఇలా మాట్లాడుతున్నారన్న అభిప్రాయం వస్తుంది. జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించిన తీరు, ఆయనకు ఇచ్చిన ప్రాధాన్యత చూస్తుంటే బీఆర్ఎస్ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో కేసీఆరే స్వయంగా అంగీకరించినట్లు అనిపించింది. దశాబ్దాలుగా గెలవని ఒక సీనియర్ నేతను సేవియర్ అన్నట్లుగా చిత్రించడం ద్వారా, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ చెల్లాచెదురైందనే నిజాన్ని ఆయన ఒప్పుకున్నట్లయింది. పార్టీలో నూతన ఉత్తేజం నింపాల్సిన బాధ్యతను తన భుజాలపై వేసుకోకుండా, మరొకరిపై భారం వేయడం ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తిచూపింది.కేసీఆర్ ఎవర్నీ గట్టిగా విమర్శించలేకపోయారు. ప్రధాన విషయాలనూ చర్చించలేదు. మేడిగడ్డ సమస్య అనుకుంటే.. మోడీని కూడా పట్టించుకోలేదు. సభ తర్వాత కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి వచ్చి నిరంతరం పోరాటం చేస్తారనే ఆశలు కూడా అడియాశలయ్యాయి. బస్సు యాత్రలు లేదా నిరంతర పర్యటనల గురించి ఆయన ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. నాటి ఉద్యమ కేసీఆర్‌లో ఉన్న ఆ పదును, ఆ కసి నేటి కేసీఆర్‌లో కనిపించకపోవడం.. గులాబీ పార్టీ కి ఇంకా కావాల్సిన ఊపు రాలేదని అనిపించేలా చేస్తోంది. ఈ సభకు హరీష్ రావే కాదు.. కేటీఆర్ కూడా హాజరు కాకపోవడం పార్టీలో అంతర్గత పరిణామాల్ని మరింతగా చర్చకు వచ్చేలా చేస్తోంది. మార్చినప్పటికీ.. ఇంకా చేయాల్సిన పనులు చాలానే ఉన్నాయి. నాడు జీవన్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా పోటీలో ఉన్నప్పుడు ప్రచారం చేసింది రేవంత్ రెడ్డి. ఆయనను గొప్ప నాయకుడిగా పేర్కొంది కూడా రేవంత్ రెడ్డినే. ఇప్పుడు అదే రేవంత్ రెడ్డి జీవన్ రెడ్డిని విమర్శించారు. జీవన్ టోన్ అంటూ మండిపడ్డారు. అంతేకాదు జగిత్యాల నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి గెలిచిన డాక్టర్ సంజయ్ కుమార్ ను గొప్ప నాయకుడిగా అభివర్ణిస్తున్నారు..వాస్తవానికి కెసిఆర్, రేవంత్ మాట్లాడుతున్న మాటలు తెలంగాణ ప్రజల్లో చర్చకు దారితీస్తున్నాయి. సోషల్ మీడియా ఇప్పుడు బలంగా ఉంది కాబట్టి గతంలో ఈ నాయకులు మాట్లాడిన మాటలను.. ఇప్పుడు మాట్లాడిన మాటలను ఒకసారి బేరీజు వేసుకుంటే అవసరాలకు తగ్గట్టుగానే ఉన్నాయి. వారి పార్టీలో ఉన్నప్పుడు ఒక విధంగా.. పార్టీ నుంచి వెళ్లిపోయిన తర్వాత మరొక విధంగా మాట్లాడటం పట్ల ప్రజలు ఈసడించుకుంటున్నారు. చివరిగా జగిత్యాల సభలో కేసీఆర్ చెప్పినట్టు దళిత బంధు లక్ష కుటుంబాలకు రాలేదు. చివరికి స్టేషన్ ఘన్ పూర్ నాటి ఎమ్మెల్యే రాజయ్య దళిత బంధు పథకాన్ని తనకు అనుకూలంగా మార్చుకుంటే.. పత్రికలలో కథనాలు రావడంతో ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించాల్సి వచ్చింది. దీనిని బట్టి నాడు కేసీఆర్ అమలు చేసిన పథకాలు ఎంత గొప్పగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లా సభలో చెప్పినట్టు అందరి రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ కాలేదు. కొందరి రైతులకు రైతు భరోసా డబ్బులు కూడా బ్యాంకులు ఇవ్వకుండా రుణాలలో మినహాయించుకున్నాయి.. ఏతావాతా చెప్పేది ఏంటంటే.. కెసిఆర్ కోరుకున్నట్టుగా బంగారు తెలంగాణ కాలేదు. రేవంత్ రెడ్డి చెబుతున్నట్టుగా రైజింగ్ తెలంగాణ ఏర్పడలేదు.

## త్రిశంకు స్వర్గంలో...
# కాళేశ్వరం నివేదిక




**హైదరాబాద్, ఏప్రిల్ 24:** కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక, దానిపై హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనంగా మారాయి. సహజ న్యాయసూత్రాల ఉల్లంఘన జరిగిందన్న కోర్టు వ్యాఖ్యలతో ఈ నివేదిక భవితవ్యం ఇప్పుడు త్రిశంకు స్వర్గంలో పడింది. ఒకవైపు బీఆర్ఎస్ శ్రేణులు దీనిని నైతిక విజయంగా భావిస్తుంటే, ప్రభుత్వం మాత్రం న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటూనే తన పట్టు నిలుపుకోవాలని చూస్తోందిహైకోర్టు వెలువరించిన తీర్పును నిశితంగా పరిశీలిస్తే, అది అటు ప్రభుత్వానికి, ఇటు మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావులకు మిశ్రమ ఫలితాలను ఇచ్చింది. కాళేశ్వరం అక్రమాలపై విచారణకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 6ను కోర్టు సమర్థించడం ప్రభుత్వానికి లభించిన ప్రాథమిక చట్టబద్ధ విజయం. అయితే విచారణా చట్టం సెక్షన్ 8బి ప్రకారం, ఎవరినైనా దోషులుగా నిర్ధారించే ముందు వారి వివరణ కోరడం తప్పనిసరి అని, కేసీఆర్, హరీష్ రావుల వాదనలు వినకుండానే కమిషన్ నివేదిక ఇవ్వడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని కోర్టు అభిప్రాయపడింది. దీనివల్ల నివేదికలోని చర్యల భాగం ప్రస్తుతానికి అమలు చేయడానికి వీలు లేకుండా పోయింది.ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఆత్మరక్షణలో పడకుండా అటాకింగ్ మోడ్‌లోకి వెళ్లేందుకు రెండు ప్రధాన మార్గాలను పరిశీలిస్తోంది. మొదటి ఆప్షన్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయడం. కమిషన్ ఇప్పటికే సేకరించిన సాక్ష్యాధారాలు, ఇతర అధికారుల వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకుని, కేవలం నోటీసుల సాంకేతికత ఆధారంగా నివేదికను పక్కన పెట్టడం సరికాదని ప్రభుత్వం వాదించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే న్యాయ నిపుణులతో దీనిపై చర్చలు జరిపారు. క్యాబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుని ఢిల్లీ వేదికగా పోరాడాలని ప్రభుత్వం యోచిస్తోంది.ఒకవేళ సుప్రీంకోర్టులో ఊరట లభించకపోతే లేదా ప్రక్రియ వేగవంతం కావాలనుకుంటే ప్రభుత్వం రెండో ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. అది హైకోర్టు సూచించిన లోపాలను సవరించడానికి జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పునరుద్ధరించి అదనపు గడువు ఇవ్వడం. నిందితులుగా భావిస్తున్న వారికి అధికారికంగా నోటీసులు ఇచ్చి, వారి వాదనలను రికార్డు చేసిన తర్వాత సవరించిన నివేదికను సమర్పించడం ద్వారా విచారణకు పూర్తిస్థాయి చట్టబద్ధత లభిస్తుంది.ఈ పరిణామాలు తెలంగాణలో రాజకీయాన్ని హీటెక్కించాయి. ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గితే అది రాజకీయంగా బలహీనతగా కనిపిస్తుంది. అందుకే పీసీ ఘోష్ కమిషన్ ద్వారా సేకరించిన సమాచారాన్ని వృథా కానివ్వకుండా, సాంకేతిక లోపాలను సరిదిద్దుకుని ముందుకు వెళ్లడమే రేవంత్ సర్కార్ వ్యూహంగా కనిపిస్తోంది.మరోవైపు బీఆర్ఎస్ నేతలు తమకు వాదన వినిపించే అవకాశం రావడం ద్వారా కాలయాపన చేసే ఛాన్స్ దక్కుతుందని భావిస్తున్నారు. అయితే కమిషన్ ఏర్పాటు చట్టబద్ధమేనని కోర్టు స్పష్టం చేయడం వల్ల విచారణ నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి కాళేశ్వరం విచారణ ఇప్పుడు ఢిల్లీలోని సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతుందా లేక హైదరాబాద్‌లోనే కొత్త నోటీసులతో పునఃప్రారంభమవుతుందా అనేది ప్రభుత్వ తదుపరి అడుగుపైనే ఆధారపడి ఉంది.

## నది లో ప్రధాని నరేంద్ర మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్ లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్లో పంచుకున్నారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకెళ్తాయన్నారు. ఈ రోజు ఉదయం హుగ్లీ నది తీరంలో కొంత సమయం గడిపినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నదిలో పడవ నడిపేవారితో పాటు, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని ఈసందర్భంగా మోదీ కొనియాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే.. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చరిత్రాత్మక విద్యాసాగర సేతు, హౌవ్ వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు బీజేపీ నాయకుల ధర్నా



**వికారాబాద్:** వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటనపై ధర్నా నిర్వహించారు. శంకర్ గౌడ్ మృతి ఆత్మహత్య కాదు, ప్రభుత్వ హత్య అని ఆరోపిస్తూ ప్రభుత్వం వెంటనే దిగివచ్చి ఆర్టీసీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. దీంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## బిజినెస్

### వెండి వెలుగులు..
### రూ.4,300 పెరిగిన కిలో ధర



న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: బంగారం, వెండి మళ్లీ పరుగులు పెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు నిలకడగా ఉన్నప్పటికీ దేశీయంగా రిటైలర్లు, స్టాకిస్టులు అధికంగా కొనుగోలు జరపడంతో ధరలు భారీగా పుంజుకున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి ఏకంగా రూ.4,300 ఎగబాకి రూ.2,57,300కి చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.2.53 లక్షలుగా ఉన్నది. వెండితోపాటు బంగారం కూడా అధికమైంది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 అందుకొని రూ.1.57 లక్షలకు చేరుకున్నది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ వెండి 1.09 డాలర్లు లేదా 1.35 శాతం తగ్గి 79.71 డాలర్లకు పడిపోగా, బంగారం 4,805.09 డాలర్లకు చేరుకున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటం, పలు దేశాల ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో పసిడికి డిమాండ్ పడిపోయిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

### బీవోఎం లాభం 2,014 కోట్లు





న్యూఢిల్లీ, : ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర(బీవోఎం) అంచనాలకు మించి రాణించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ రూ.2,014 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,493 కోట్ల లాభంతో పోలిస్తే 35 శాతం ఎగబాకినట్లు బ్యాంక్ వెల్లడించింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.7,711 కోట్ల నుంచి రూ.8,693 కోట్లకు ఎగబాకినట్లు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. దీంట్లో వడ్డీల మీద వచ్చే ఆదాయం రూ.6,731 కోట్ల నుంచి రూ.7,755 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది. గత త్రైమాసికంలో బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 1.74 శాతం నుంచి 1.45 శాతానికి దిగొచ్చాయని పేర్కొంది. అలాగే నికర ఎన్‌పీఏ కూడా 0.18 శాతం నుంచి 0.13 శాతానికి తగ్గాయి.

### సెంట్రల్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ హెడ్‌గా పిచ్చయ్య బాధ్యతలు



ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ హెడ్‌గా జనరల్ మేనేజర్ పిచ్చయ్య ఎం బాధ్యతలు స్వీకరించారు. 1993లో బ్యాంకులో చేరిన ఆయనకు మూడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని ఏడు రీజియన్ల కార్యకలాపాలను ఆయన పర్యవేక్షించనున్నారు. బ్యాంక్ వ్యూహాత్మక లక్ష్యాలకు అనుగుణంగా ఈ జోన్‌లో బ్యాంకింగ్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పిచ్చయ్య ఎం తెలిపారు.

# ముందుంది.. డీజిల్ ధరల వాత!



ఇరాన్‌పై అమెరికా – ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు గణనీయంగా పెరిగాయి. ఉద్రిక్తతలకు ముందు బ్యారెల్ చమురు ధర 70 డాలర్ల లోపు ఉండగా.. ప్రస్తుతం 95 డాలర్ల సమీపంలో ఉంది. ఇటీవల 100 డాలర్లు మించింది కూడా. మన దేశీయ చమురు అవసరాల్లో 85% పైగా దిగుమతులే తీరుస్తున్నందున, అధిక ధరల ప్రభావం ఇప్పటికే కనపడుతోంది. దిగుమతుల బిల్లు పెరుగుతుండటంతో.. ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఇది అవరోధంగా నిలవొచ్చు. అయితే ముడిచమురు ధర పెరిగినా, పెట్రోల్–డీజిల్ రిటెయిల్ ధరలను ఇప్పటివరకు ప్రభుత్వం పెంచలేదు. ఫలితంగా ఇంధన రిటెయిల్ విక్రయ సంస్థలు నష్టపోతున్నాయి. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం తగ్గించినా, ఆ రూపేణ ఈ సంస్థలకు కలిగే ఉపశమనం స్వల్పమే అంటున్నారు. ప్రస్తుత పరిస్థితి మున్ముందూ కొనసాగకపోవచ్చని.. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తయ్యాక (ఈనెల 29).. పెట్రోలు, డీజిల్ ధరలను పెంచొచ్చనే ఆందోళనలు వాహన యజమానుల్లో ఉన్నాయి. తమిళనాడు, పశ్చిమబెంగాల్ లాంటి కీలక రాష్ట్రాల ఎన్నిక పూర్తయ్యేవరకే, పెట్రో ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వాయిదా వేస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ అంచనాలే నిజమై పెట్రోలు, డీజిల్ ధరలను ఇంధన రిటెయిల్ సంస్థలు పెంచితే.. నాలుగేళ్లలోనే ఇది తొలిసారి అవుతుంది. ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెరిగి.. ఆర్థిక వ్యవస్థపైనా భారం పడే అవకాశం ఉంది.

**విక్రయాల్లో పరిమితులు..**

ఇప్పటికే కొన్ని పెట్రోలు బంకుల్లో.. ఒక్కో ట్రక్కుకు ఇంత డీజిల్ మాత్రమే నింపుతామని అనధికారిక పరిమితులు ఉంటున్నాయని ట్రక్కుల యజమానుల సంఘాలు చెబుతున్నాయి. దీంతో తరచు పెట్రోలు బంకుల వద్దకు వెళ్లాల్సి వస్తోందని.. పైగా క్యూలైన్లు పెద్దగా ఉంటుండటంతో, సరకు రవాణాలో జాప్యం జరుగుతోందని అంటున్నాయి. సరఫరాలు తక్కువగా ఉండటమే ఈ పరిస్థితికి కారణమంటున్నారు. ఎన్నికలయ్యాక డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందని ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు శైలేంద్ర గుప్తా పేర్కొంటున్నారు. సరఫరాలు లేక ఇప్పటికే 10% ట్రక్కులు నిలిచిపోగా, డీజిల్ ధర పెరిగితే ఈ సంఖ్య 30 శాతానికి చేరొచ్చని అంచనా వేశారు. నెలవారీ డీజిల్ కొనుగోళ్లపై ఇచ్చే డిస్కౌంట్లను కూడా పెట్రోలు బంకులు ప్రస్తుతం ఆపేశాయని వెల్లడించారు.

**అసాధారణ గిరాకీ అందుకే..**

దేశంలో సరకు రవాణా అత్యధికంగా రోడ్డు మార్గంలోనే జరుగుతోంది. ఇందులో ట్రక్కుల ద్వారా జరిగే రవాణానే 70 శాతమని చెబుతున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు డీజిల్ ఎంత కీలకమో ఇది తెలియజేస్తోంది. ప్రైవేట్ రంగ చమురు విక్రయ సంస్థలైన నయారా ఎనర్జీ ఇప్పటికే ఇంధన ధరలు పెంచగా..రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని భాగస్వామ్య సంస్థ బీపీ బంకులు మాత్రం పెట్రో విక్రయాల్లో పరిమితులు విధిస్తున్నాయని సమాచారం. ప్రభుత్వ రంగ చమురు విక్రయ సంస్థలు ఇలాంటి పరిమితులేవీ ఇప్పటివరకు విధించడంలేదని ఆల్ ఇండియా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజయ్ బన్సాల్ చెప్పారు. ప్రైవేట్ బంకుల్లో పరిమితుల వల్ల.. ప్రభుత్వ రంగ చమురు విక్రయ సంస్థల బంకులకే వాహనాలు దారితీస్తున్నాయి. దీంతో కొన్ని బంకుల్లో పెట్రోలు, డీజిల్ నిల్వలు అయిపోతున్నాయని బన్సాల్ వివరించారు. స్టాండర్డ్ చార్టర్డ్ ఆర్థికవేత్తల అంచనా ప్రకారం.. ఈ ఆర్థిక సంవత్సరంలో ముడి చమురు బ్యారెల్ ధర సగటున 95 డాలర్లుగా ఉంటే, పెట్రోలు, డీజిల్ రిటెయిల్ ధరలను లీటరుకు రూ.8–15 వరకు పెంచే అవకాశం ఉంది. బ్యారెల్ చమురు ధర సగటున 85– 90 డాలర్ల మధ్య కదలాడినా, ఇంధన రిటెయిల్ ధరలను లీటరుకు రూ.3–7 వరకు పెంచొచ్చని భావిస్తున్నారు. వంట గ్యాస్ సిలిండర్ ధర మరింత పెరగొచ్చు.

# శాంతి చర్చల ఆశలు.. మార్కెట్లకు ఊపిరి!



దేశీయ స్టాక్ మార్కెట్‌లు భారీ లాభాల్లో ట్రేడవుతున్నాయి. మంగళవారం ఉదయం ట్రేడింగ్ (౧త్ఝుఽఅఅస్త్ర) ప్రారంభమైనప్పటి నుంచి మార్కెట్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా (ఖుూా), ఇరాన్ (×త్ఝుఅ) దేశాల మధ్య శాంతి చర్చలు జరగవచ్చన్న ఆశలు, అంతర్జాతీయంగా తగ్గుతున్న ముడిచమురు ధరలు లాంటి అంశాలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చాయి. దాంతో సూచీలు పరుగులు తీస్తున్నాయి. సెన్సెక్స్ దేశీయ స్టాక్ మార్కెట్ చరిత్రలో తొలిసారి 79,000 మార్క్‌ను దాటింది. ట్రేడింగ్ ప్రారంభమైన కాసేపటికే సెన్సెక్స్ 450 పాయింట్ల లాభంతో 79,000 మార్కును దాటింది. నిఫ్టీ కూడా 135 పాయింట్లు పెరిగి 24,500 మార్కును దాటింది. మధ్యాహ్నం 12 గంటలకు సెన్సెక్స్ 650 పాయింట్లకు పైగా లాభంతో 79,200 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా నిఫ్టీ కూడా 175 పాయింట్లకుపైగా లాభంతో 24,542 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. రంగాల వారీగా చూస్తే రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ షేర్లలో కొనుగోళ్ల జోరు కనిపించింది. అయితే ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ వంటి కొన్ని షేర్లు నష్టాల్లో ఉన్నాయి. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అమెరికాతో శాంతి చర్చలకు హాజరయ్యేందుకు ఇరాన్ సుముఖత చూపుతున్నట్లు వచ్చిన నివేదికలు గ్లోబల్ మార్కెట్లకు ఊతమిచ్చాయి. మరోవైపు సోమవారం నాటి ట్రేడింగ్‌లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.1,059.93 కోట్ల విలువైన షేర్లను అమ్మగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.2,966.89 కోట్లను పెట్టుబడిగా పెట్టారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 0.93% తగ్గి $94.59కి చేరింది. మార్కెట్‌లో అస్థిరతలు పెరగడం, ఎఫ్ఐఐల అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో లాభాల స్వీకరణకు అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ఉండగా.. సోమవారం అమెరికా మార్కెట్‌లు స్వల్ప నష్టాలతో ముగిశాయి.

# ఎవరిని.. ఎలా.. వాడుకోవాలో..
# నాకు బాగా తెలుసు



జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో తనను విమర్శిస్తున్న వారికి ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా గట్టి కౌంటర్ ఇచ్చాడు. ఎవరి సేవలను ఎప్పుడు ఎలా వాడుకోవాలో తనకు తెలుసు అన్నాడు. బుమ్రా వికెట్లు తీయకపోతే తనను విమర్శించడం ఏమిటని ప్రశ్నించాడు. ఐపీఎల్–2026లో ముంబై ప్రధాన పేసర్ బుమ్రా దారుణంగా విఫలమవుతున్న సంగతి తెలిసిందే. ఐదు మ్యాచ్‌ల వరకు ఒక్క వికెట్ తీయలేకపోయిన అతడు.. గుజరాత్ టైటాన్స్ తో సోమవారం నాటి మ్యాచ్‌లో మాత్రం మెరుగ్గా రాణించాడు. తొలి ఓవర్లో రంగంలోకి దిగి గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్‌ను గోల్డెన్ డకౌట్‌గా వెనక్కి పంపాడు.

**బుమ్రా తొలి వికెట్.. హార్దిక్‌పై విమర్శలు**

తద్వారా ఈ సీజన్‌లో బుమ్రా తొలి వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా మూడు ఓవర్లలో 15 పరుగులు ఇచ్చిన అతడు కీలక వికెట్ తీశాడు. ఈ నేపథ్యంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. బుమ్రాకు కొత్త బంతిని ఇచ్చి ఆరంభంలో రంగం దించితే ఫలితం ఇలా ఉంటుందని.. కానీ పాండ్యా అతడిని నిర్లక్ష్యం చేస్తూ మూల్యం చెల్లిస్తున్నాడనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**బుమ్రా ఎప్పుడూ అంతేగా**

ఈ నేపథ్యంలో గుజరాత్‌పై విజయానంతరం హార్దిక్ పాండ్యా ఘాటుగా స్పందించాడు. "చాలా మంది జస్‌ప్రీత్ బుమ్రాకు తొలి ఓవర్లోనే బంతి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇది నాకు కూడా ఆసక్తికరంగానే ఉంది. అయితే, ఇప్పటికి ముంబై తరఫున 151 మ్యాచ్‌లు ఆడితే అందులో ఎనిమిది లేదంటే తొమ్మిదిసార్లు మాత్రమే బుమ్రా తొలి ఓవర్ బౌల్ చేయడం మీరు గమనించాలి.

**నా వల్ల ఎలాంటి సమస్యా లేదు**

ఇందులో నా వల్ల వచ్చిన సమస్య ఏమీ లేదు. జస్‌ప్రీత్ ప్రత్యేకమైన బౌలర్. జట్టుకు అవసరమైన వేళ అతడి సేవలను ఎలా ఉపయోగించుకోవాలో నాకు తెలుసు. ఈరోజు అతడి సేవలు ఆరంభంలోనే అవసరం అని భావించాము. కొత్త బంతితో ప్రభావం చూపగలడని భావించాము. జట్టులో అతడి కంటే ఉత్తమమైన బౌలర్ ఎవరూ లేరు" అని హార్దిక్ పాండ్యా పేర్కొన్నాడు. కాగా అహ్మదాబాద్ వేదికగా సోమవారం నాటి మ్యాచ్‌లో ముంబై గుజరాత్ జట్టును 99 పరుగుల తేడాతో చిత్తు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో గుజరాత్ 100 పరుగులకే ఆలౌట్ అయి చిత్తుగా ఓడింది. కాగా ఈ సీజన్‌లో ముంబైకి ఆరింట ఇదే రెండో గెలుపు.

## స్పోర్ట్స్

### ముంబై ఇండియన్స్‌కు గుడ్‌న్యూస్..
### గెలుపు గుర్రం వచ్చేశాడు..!



పంతొమ్మిదో సీజన్‌లో రెండో విజయంతో మురిసిన ముంబై ఇండియన్స్ కు గుడ్‌న్యూస్. సొంత మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్(జూఖ)తో మ్యాచ్‌కు ముందే ఆ జట్టుకు మరింత బలాన్నిచ్చే ఆల్‌రౌండర్ వచ్చేశాడు. టోర్నీ ఆరంభ నుంచి జట్టుతో కలవని విల్ జాక్స్ మంగళవారం భారత్‌లో అడుగుపెట్టాడు. వస్తూ వస్తూనే స్క్వాడ్‌లో కలిసిన ఈ విధ్వంసక హిట్టర్ సహచరులతో కలిసి ప్రాక్టీస్ మొదలెట్టాడు. ఐపీఎల్–19లో రెండే విజయాలతో ప్లే ఆఫ్స్‌లో వెనకబడిన ముంబై ఇండియన్స్ ఆట ఇకపై అదరనుంది. మిడిలార్డర్ బ్యాటింగ్ కష్టాలను దూరం చేసేందుకు విల్ జాక్స్ సిద్ధమవుతున్నాడు. ఇటీవలే భారత్, శ్రీలంక ఆతిథ్యమిచ్చిన పొట్టి ప్రపంచకప్‌లో వికెట్ల(8 మ్యాచుల్లో 9 వికెట్లు) వేటతో రెచ్చిపోయిన జాక్స్ మంగళవారం ముంబై స్క్వాడ్‌లో కలిశాడు.

**నాలుగు మ్యాచుల్లో**

అటు బ్యాటుతో, ఇటు బంతితో ప్రత్యర్థిని భయపెట్టగల జాక్స్ రాకతో ముంబై మరింత పటిష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే శాంట్నర్, గజన్‌ఫర్ రూపంలో నాణ్యమైన స్పిన్నర్లు ఉండగా.. జాక్స్ ఎంట్రీతో ముంబై స్పిన్ దళం మరింత దుర్భేద్యంగా మారనుంది. ప్రపంచకప్‌లో తిప్పేసిన జాక్స్ నాలుగు మ్యాచుల్లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుపొందిన ఈ ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ ఈసారి ముంబై విజయాల్లో భాగం కానున్నాడు. గత మ్యాచ్‌లో తిలక్ వర్మ(101 నాటౌట్) సూపర్ సెంచరీతో గుజరాత్‌ను చిత్తు చేసిన ముంబై వాంఖడేలో బుధవారం సీఎస్కేతో తలపడనుంది.

### పిచ్చి పట్టినట్లుగా పిచ్ తొక్కించేశాడు.. మ్యాచ్ రద్దు!

క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఓ వ్యక్తి ట్రాక్టర్‌తో మైదానంలోకి దూసుకువచ్చాడు.. పిచ్చి పట్టినట్లుగా క్రికెట్ పిచ్ మొత్తాన్ని ట్రాక్టర్‌తో తొక్కించేశాడు.. ఫలితంగా.. ఫలితం తేలకుండానే మ్యాచ్ అర్ధంతరంగా ముగిసిపోయింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ఘటన మహారాష్ట్రలోని జలగావ్‌లో జరిగింది. జలగావ్ రూరల్ ఎంఎల్ఏ కప్ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్ జరుగుతుండగా.. ఓ యువకుడు ట్రాక్టర్‌పై అకస్మాత్తుగా మైదానంలోకి వచ్చాడు. ఏం జరుగుతుందో అర్థం కాక ఆటగాళ్లు చెల్లాచెదురై పోయారు. ఇంతలో అతడు వేగంగా పిచ్ మీదకు దూసుకువచ్చి.. ట్రాక్టర్‌తో పిచ్ మొత్తాన్ని ధ్వంసం చేశాడు. ఆటగాళ్లు, అంపైర్లు ఏమీ చేయలేక నిస్సహాయంగా అలా చూస్తుండిపోయారు. దీంతో మైదానంలో గందరగోళం నెలకొంది. కాగా ఈ ఘటన వెనుక రాజకీయ కోణం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక వ్యక్తి ఒకరిని ఫైనల్ మ్యాచ్‌కు ఆహ్వానించకపోవడంతో సదరు వ్యక్తి ఇలా చేయించినట్లు సమాచారం. అనూహ్య ఘటనతో మ్యాచ్ రద్దైపోగా.. పిచ్‌ను తొక్కించిన వ్యక్తిపై మాత్రం ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదని తెలుస్తోంది. ఇక ఈ దృశ్యాలు వైరల్ కాగా.. నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు. "బహుశా ఆ మైదానం అతడిదే అయి ఉంటుంది. ఓనర్‌నే మ్యాచ్‌కు ఆహ్వానించకపోతే ఎలా? అందుకే ఇలా చేశాడు" అంటూ కొందరు సెటైర్లు వేస్తున్నారు. మరికొందరు మాత్రం.. "ఇలాంటి చర్యలను ఉపేక్షించకూడదు. ట్రాక్టర్‌తో వేగంగా దూసుకువచ్చిన సమయంలో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత. ఇలాంటి వాళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిందే" అని పేర్కొంటున్నారు.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI** :TEL TEL / 2023/ 84132